కాలరు కుంకము

సరస్వతి:—లక్ష్మణూ! ఎప్పుడు చేరగ నేను మీమొహంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ:—భామక్కా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదా! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారిట్లో కాలరుకుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంచేత అగ!

సరస్వతి:—ఆ అడ్రసు వాకుగుడా చెప్పుమా కొప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామి శెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

Founder ; K. NAGESWARA ROW

VOL 31· THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 21-2-1945 No, 267

అన్నిచోట్లా పారిస్వజనుల ప్రశంసయే!

మా కమలములు మిక్కిలి ప్రశస్తమైనవి సమ్మకమైన నీల్ ప్యాకెట్లు.

మీ వూళ్లలోని వ్యాపారులవద్ద లభిస్తాయి.

T.S.తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్

షరాపు వ్యాపారము:

పెద్ద బజారు : తిరుచినాపల్లి :

"భారతసమస్యాపరిష్కారమే ప్రపంచశాంతికి ఆధారం"

ఆంగ్లేయుల కర్తవ్యం గురించి జఫరుల్లాఖాన్‌గారి ప్రకటన

చేయవలసినది చేసినామని చేతులు ముడుచుకు కూర్చోరాదు

లండన్, ఫిబ్రవరి 19: "భవిష్యత్ శాంతికి, నాగరికతకూ సంబంధించిన ప్రజల సమస్యలు భారతసమస్యా పరిష్కారంమీదనే ఆధారపడి ఉన్నాయి. ఈ సమస్యకు ఇప్పుడు ఇస్తున్న ప్రాధాన్యంకంటే ఎక్కువ ప్రాధాన్యం ఉన్నది.

"భారతదేశం యెడల మా విధానం ఏమిటో స్పష్టపరిచాము కదా, ఇక భారతీయులే ఏదో చెయ్యాలని బ్రిటిషు ప్రభుత్వం తలుస్తున్నట్టున్నది. భారతీయుల పక్షాన అట్టి దేనీ చేకపోయినప్పటికీ, ఆ దేశ యెడల బ్రిటన్ బాధ్యత ఇంతతో తీరిపోయిందా?

"బ్రిటన్ క్షేమాన్నీ, సామ్రాజ్య క్షేమాన్నీ, ప్రపంచ శాంతి భద్రతల క్షేమాన్నీ దృష్టిలో పెట్టుకొని చూసినా ఈ పరిస్థితి ఎంత కంటే అధ్వాన్నం కాకుండా చూడవలసిన అగత్యం అగపడుతున్నది

"యుద్ధంవల్ల ఎదురైన ఎన్నో కష్టనష్టాలకు ఏ మాత్రం చాలించకుండా నిలిచి బ్రిటన్ ఎన్నో రంగాలలో యెంతో అభివృద్ధిపొందింది. సోవియట్ రష్యాతోని దృఢమైన స్నేహం సంపాయించింది. ఒక్క భారతదేశం విషయంలో మాత్రం బ్రిటన్ ఓటమిని అంగీకరించి తృప్తిపడడం సమంజసమా?"

సామ్రాజ్య సంబంధాల సమావేశానికి వచ్చిన విదేశాల ప్రతినిధులకు వైకౌంట్ ఆర్టర్ యిచ్చిన విందు సందర్భంలో చౌదరీ సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ పై విధంగా ఉపన్యసించాడు.

ఈ సమస్య పరిష్కారం అయేటట్లు చూడవలసినది హౌస్ఆఫ్ కామన్సు చాలా.

భారతదేశం తరఫున నలుగురూ కలిసి సూచించే పరిష్కారమార్గాన్ని, జపానుతో పోరాటం ముగిసిన సంవత్సరంలోగా ఆచరణలో పెట్టేందుకు అంగీకరిస్తూ బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించడం మంచిదనీ, అటువంటి మార్గం యెవరూ సూచించకపోతే, బ్రిటిషు ప్రభుత్వమే భారతదేశానికి అధినివేశాలతో సరిసమాన హోదానిచ్చే ఒక రాజ్యాంగచట్టాన్ని పార్లమెంటు ముందు పెట్టాలనీకూడా సర్ జఫ్రుల్లా సూచించాడు.

క్రిప్స్ ప్రతిపాదనల వైఫల్యం

'భారతదేశ ప్రతిష్టంభన'ను పరిష్కరించడానికి క్రిప్స్ సూచించిన ప్రతిపాదనలు విఫలమైనదానిని గురించి చెబుతూ సమావేశమైనవారందరూ ఈ సమస్యను బాగా తరచి విజయం రావడంతోపాటు కొత్త ప్రతిపాదనలు ఇవ్వ వలసి వస్తే ఏ విధంగా పనిచేస్తారు? (3) అర్థికసభ్యుడు ఆకుపక అందకుండా, పోకను పొందకుండా ఇచ్చిన సమాధానాలు సభ్యులు ఆక్షేపణను ప్రకటించదగినవిగా లేవా? గత సంవత్సరం అక్టోబరు మాసంలో, వివాహితులు, అవివాహితులు అయిన ఆఫీసర్ల అలవెన్సు విషయంలో అలవెన్సు ఇవ్వవలసిందేనని నిర్ణయించుకున్న మీదటగాని, ఆ ప్రతిపాదనలను అర్థిక స్థాయిసంఘం వారి ఎదుట పెట్టలేదు. ఆ నిర్ణయం జరిగి ఐదు నెలలైనా నిండకముందే, ఈ కొత్త ప్రతిపాదనలను చేయడం జరిగింది. చెయ్యి రూపాయల జీతం భారతదేశంలో చాలదనే వాదన నిజమైనదికాదు. ప్రభుత్వోద్యోగులు విస్కీకీ, టాయిలెట్ పరికరాలకూ ఖర్చుచేయడానికి ఎక్కువ డబ్బు కావాలి కాబట్టి ఈ ప్రతిపాదన చేశారా అని ప్రశ్నిస్తున్నాను. స్కాట్లాండుతో వ్యాపారం ఎక్కువచేయడమే ప్రభుత్వ ప్రతిపాదనలోని ఉద్దేశమా? (హోంమెంబర్: వినండి: వినండి!) ప్రభుత్వం ఇంతటితో ఆగక రు 2000 లు వేతనం ఇస్తున్నవారికికూడా అలవెన్సు ఇవ్వాలని సంకల్పించుకున్నదట"

హోంమెంబర్ సమాధానం

హోంమెంబర్ ఇలా సమాధానం చెప్పాడు: "ఈ విషయానికి సంబంధించిన అంశాలన్నీ పూర్తికాలేదు. అంచేత అసలుసంగతి నేను బయటపెట్టడానికి వీల్లేకపోతున్నది. ఈ అలవెన్సు కేవలం ఐ. సి. ఎస్. ఉద్యోగులకే కాదు. కృష్ణమాచారిగారు ఆ విషయంలో ఏదైనా పొరబాటుపడ్డారేమో నాకు తెలియదు. వివాహితులు, అవివాహితులు అయిన ఆఫీసర్ల అలవెన్సు విషయంలో రాష్ట్రీయ ప్రభుత్వాలతో సంప్రతించినప్పుడు ఆ అలవెన్సు చాలదని రాష్ట్ర ప్రభుత్వాలు గోల పెట్టినవి. అంతేకాదు. ఎంత అలవెన్సు

2 వ పేజీ చూడుడు

మిట్సన్ ప్రాంతంలో పోరాటం

జపాన్ తిరుగుదాడులు విఫలమైనయి

బర్మారంగం, ఫిబ్రవరి 19: బర్మా యుద్ధరంగ కార్యాలయ ప్రకటన యీలా చెబుతోంది:

మోగాక్‌కు 25 మైళ్ల ఉత్తరాన వీవ్లి నది దక్షిణతీరంలో మిట్సన్ అనే చోట నుంచి 36 వ బ్రిటిష్ డివిజనును ఉద్వాసనం చేయటానికి జపానువారు భీకరంగా జరిపిన తిరుగుదాడులను మనవారు భగ్నమొనర్చారు. శత్రువుకు ఎక్కువనష్టాలు కలిగెను.

శత్రువు ముందుగా శత్రుఘ్నులను తీవ్రంగా పేల్చి ఆదివారం ఉదయంనుంచి పలు గంటలసేపు ఉగ్రముగా ముట్టడులు సాగించాడు. దట్టమైన అడవిలో బాగా పాదుకొన్న మిత్రబలాలవాడు ఒక అంతర్ప్రదేశంహాడా వగలక పోవడమేగాక 200 పైగా జపానుసైనికులను చంపారు. అనేకరోజులక్రితం మనవ డివిజను చట్టుపన్న యీ పట్టణం ప్రధానస్థానికిలో యిప్పటికీ తీవ్రపోరాటం సాగుతోంది.

మాండలేకు 30 మైళ్లలో మిత్రబలాలు

మాండలేకు పశ్చిమంగా 30 మైళ్ల దూరంలో ఐరావతినదిని 14 వ సైన్యబలాలు యింకోచోట దాటి అయిరుమైళ్ల పొడవు 2 మైళ్ల నిడివిగల స్థావరం పట్టుకోగల్గినయి. ఈ స్థావరం మిన్యూ దక్షిణంగా ఉందని భారతీయ సైనిక వ్యాఖ్యాత చెబుతున్నాడు.

లాషియోయుందలి జపాను బలాలను వేరుపరచే ఉద్దేశ్యంతో మిత్రదళాలు వాటి పక్షాయి మార్గాలను భేదిస్తున్నాయి (ఆ. ప్రె)

ఐ. సి. ఎస్. ఉద్యోగుల యుద్ధ అలవెన్సు

కేంద్రశాసనసభలో విఫల ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19: నెల ఒకటికి రూ. 1000 లు మొదలు రూ. 2000 ల వరకు వేతనాలు తీసుకుంటున్న ఐ. సి. ఎస్. శాఖ సీనియర్ ఉద్యోగులకు అలవెన్సు మంజూరు విషయమై చిన్న జరపడం అవసరమని టి. టి. కృష్ణమాచారిగారి లఘ్జన్ మెంటు ప్రతిపాదన పోలింగు జరగకుండానే శాసనసభలో తీసివేయబడింది. ఈ అంశం పూర్తిగా ఒక స్వరూపానికి వచ్చేవరకూ దీన్ని సూచిస్తున్న వివరాలు ప్రభుత్వం బయటపెట్టవలసి రాలేదట. కృష్ణమాచారిగారి ప్రతిపాదనను కాంగ్రెస్ సభ్యులు అబ్దుల్ క్యాయుమ్, ముస్లిలీగ్ సభ్యులు నవాబ్జాదా లియాకత్ అలీఖాన్‌గారు, సేమనలిస్టుపార్టీ సభ్యుడు నియోగిగారు బలపరిచారు. తన ప్రతిపాదనను మూడు విషయాలను దృష్టిలో పెట్టుకొని ఆలోచించవలసిందని కృష్ణమాచారిగారు కోరారు. ఈ మూడు అంశాలు, (1) ఈ తరగతి ఉద్యోగులకు ఇప్పటికే అధికవేతనాలు యిస్తున్నందుకు దేశం ఆమోదించడం లేదుకదా, ఇట్టి ఉద్యోగుల వేతనాలను మరీ పెంచడం భావ్యమా? (2) ప్రభుత్వం చేస్తున్న ఈ కొత్త ప్రతిపాదనలు ఇన్ సైడర్స్ పై ఏ విధంగా పనిచేస్తాయి? (3) అర్థికసభ్యుడు ఆకుపక అందకుండా, పోకను పొందకుండా ఇచ్చిన సమాధానాలు సభ్యులు ఆక్షేపణను ప్రకటించదగినవిగా లేవా? గత సంవత్సరం అక్టోబరు మాసంలో, వివాహితులు, అవివాహితులు అయిన ఆఫీసర్ల అలవెన్సు విషయంలో అలవెన్సు ఇవ్వవలసిందేనని నిర్ణయించుకున్న మీదటగాని, ఆ ప్రతిపాదనలను అర్థిక స్థాయిసంఘం వారి ఎదుట పెట్టలేదు. ఆ నిర్ణయం జరిగి ఐదు నెలలైనా నిండకముందే, ఈ కొత్త ప్రతిపాదనలను చేయడం జరిగింది. చెయ్యి రూపాయల జీతం భారతదేశంలో చాలదనే వాదన నిజమైనదికాదు. ప్రభుత్వోద్యోగులు విస్కీకీ, టాయిలెట్ పరికరాలకూ ఖర్చుచేయడానికి ఎక్కువ డబ్బు కావాలి కాబట్టి ఈ ప్రతిపాదన చేశారా అని ప్రశ్నిస్తున్నాను. స్కాట్లాండుతో వ్యాపారం ఎక్కువచేయడమే ప్రభుత్వ ప్రతిపాదనలోని ఉద్దేశమా? (హోంమెంబర్: వినండి: వినండి!) ప్రభుత్వం ఇంతటితో ఆగక రు 2000 లు వేతనం ఇస్తున్నవారికికూడా అలవెన్సు ఇవ్వాలని సంకల్పించుకున్నదట"

హోంమెంబర్ సమాధానం

హోంమెంబర్ ఇలా సమాధానం చెప్పాడు: "ఈ విషయానికి సంబంధించిన అంశాలన్నీ పూర్తికాలేదు. అంచేత అసలుసంగతి నేను బయటపెట్టడానికి వీల్లేకపోతున్నది. ఈ అలవెన్సు కేవలం ఐ. సి. ఎస్. ఉద్యోగులకే కాదు. కృష్ణమాచారిగారు ఆ విషయంలో ఏదైనా పొరబాటుపడ్డారేమో నాకు తెలియదు. వివాహితులు, అవివాహితులు అయిన ఆఫీసర్ల అలవెన్సు విషయంలో రాష్ట్రీయ ప్రభుత్వాలతో సంప్రతించినప్పుడు ఆ అలవెన్సు చాలదని రాష్ట్ర ప్రభుత్వాలు గోల పెట్టినవి. అంతేకాదు. ఎంత అలవెన్సు

2 వ పేజీ చూడుడు

మంచూరియా సరిహద్దున జపాన్ సైన్య సమీకరణ

తాటస్థ్య భంగంలేకుండా రష్యన్లే ఇందుకు కారకులైనారు

లండన్, ఫిబ్రవరి 19: పసిఫిక్ యుద్ధం విషయంలో తన తాటస్థ్యానికి ఏర్పడిన భంగం తెచ్చుకోకుండానే సోవియట్ ప్రభుత్వం, జపాన్‌వారు మంచూరియా రష్యా సరిహద్దున 24 కాల్బలదళాలనూ, 3 మోటార్ దళాలనూ, 7 శ్రేష్ఠమైన కవచదళాలనూ ఉంచేటట్లు చేసింది. ఈ విధంగా జపానువారి సైనిక బలం లో మూడోవంతు మంచూరియాలో బిగుసుకుపోయింది.

ఇదిట్లా ఉండగా, జపానువారి విమాన బలంకూడా స్వదేశంలోనే ఉండిపోయింది. ఫిలిప్పీన్స్‌లోని అవసర పరిస్థితి కూడా వారు లక్ష్యంచేయలేదు. ఇదంతా జపాను భూభాగాన్ని రక్షించుకోవడానికి చేసే సన్నాహమని బ్రిటిషు, అమెరికన్ వర్గాలలో అనుకొంటున్నారు.

ప్రాచ్యప్రాంత భవిష్యద్వ్యవస్థ: రష్యాతో సంప్రతింపులు

ప్రాచ్యప్రాంత భవిష్యద్వ్యవస్థ విషయంలో రష్యా అభిప్రాయం తెలుసుకోవడం అవసరమని బ్రిటిషు, అమెరికను ప్రభుత్వాలు అనుకొన్నాయనీ, ఈ సందర్భంలో యాల్టా సమావేశానికి పూర్వమే ఈ సంప్రతింపులు ప్రారంభమైనాయనీ విషయజ్ఞులు అంటున్నారు. బాగా సంప్రతింపులు జరిగినమీదట ఒక నిర్ణయానికి వచ్చారనీ కూడా వార్తలు.

లండన్‌కు చర్చిల్ ఈడెన్ల పునరాగమనం

లండన్, ఫిబ్రవరి 20: చర్చిల్, ఈడెన్ నిన్న పొద్దుకూకుట్లు ఇక్కడికి వచ్చారు. మంత్రివర్గం అంతానూ, సైనికోద్యోగులు మొదలైనవారు నూ వారికి స్వాగతం ఇచ్చారు.

అందరూ కూడిన యీ తరుణంలో చర్చిల్ తన అనుభవాలను చెల్లడిస్తాడని అనుకొంటున్నారు.

గోచ్‌లో మిత్రసేనల ప్రవేశం

మిగతారంగాలలో మిత్రవిజయాలు

పారిస్, ఫిబ్రవరి 19: రైన్ మాస్ నదులమధ్యనున్న సీగ్‌ఫ్రీడ్ రక్షణలలోని ప్రధాన నగరం గోచ్‌లో మిత్రసేనలు ప్రవేశించాయి. సైర్స్‌నది ఈ పట్నాన్ని రెండుగా భాగిస్తోంది. ఈ నదికి దక్షిణంగానూ ఉత్తరంగానూ కూడా మిత్రసేనలు పట్నంలో ప్రవేశించాయి. ఈ పట్నం జర్మన్ల చేతులలోఉన్న మంచి రహదారి కూడలి. పట్నం పరిసరాలలో ఘోరమైన యుద్ధం జరుగుతోంది. పట్నం నైఋతి భాగాన జర్మన్లకు తావులేకుండా పోయింది. సైర్స్‌నది అవతలఉండి జర్మన్లు భయంకర యుద్ధంచేస్తున్నారు.

ప్రూమ్ రంగంలో మీ ఎఫిల్ కు 8 మైళ్ళు దక్షిణాన అమెరికన్లు పునర్విజృంభించారని జర్మన్ వార్తాసంస్థవల్ల తెలుస్తున్నది. అమెరికన్ సేనలు దెబ్బమీద దెబ్బకొడుతూ ప్రూమ్‌కు దక్షిణంగాఉన్న కెస్సెల్డ్‌లో ప్రవేశించాయట. ఈపట్నం పీఠభూములలో భయంకర యుద్ధం జరుగుతోందిట. ప్రూంకు నైఋతిన అమెరికన్లను నిలవరించడమయిందిట.

లిన్నిచ్‌దగ్గర అమెరికన్లు రోర్‌నదిని దాటడానికి ప్రబలప్రయత్నం చేశారట.

ఎఫెల్డెన్ ప్రాంతంలో భీకరసమరం జరుగుతోంది. ఎస్టర్‌నాచ్‌కు వాయవ్యాన మిత్రసేనలు క్రూషెన్, గోర్‌బాచ్‌లనుపట్టుకొని, పరోపర్‌డింగెన్‌లో ప్రవేశించాయి.

ఇంకొంచెం తూర్పున మిత్రసేనలు పాంక్‌విలర్‌ను పట్టుకొని, అక్కడికి ఉత్తరంగా ఒక మైలుదూరాన ఉన్న ఒక ప్రదేశం దగ్గరికి చేరాయి.

సార్‌లీమండ్ ప్రాంతంలో బౌర్ స్మామర్‌కు ఉత్తరాన జర్మన్ల ముట్టడులు రెండు చెదిరిపోయాయి. ఈ పట్నం లోనుంచి జర్మన్లను వెళ్ళగొట్టడం జరిగింది. తూర్పుగా ఫ్రాయెన్ బర్గ్, పోల్ఫర్ స్విల్లర్ వశమైనాయి. క్లీన్ వాల్డు అడవిలోని అమెరికన్లు ఫోర్‌బాక్ మీదికి పోతున్నారు.

హిట్లర్ యూత్ నాయకునిమరణం

లండన్, ఫిబ్రవరి 19: హిట్లర్ యూత్ ప్రధాన నాయకుడు హెల్‌ముట్ మోకెల్ పడమటిరంగంలో పనిచేస్తూ మరణించాడని జర్మన్ రేడియో ప్రకటించింది.

దారుణమైన ఎదురుదాడి

నాజీసేనలు సాగిస్తున్నవి

మాస్కో, ఫిబ్రవరి 19: తూర్పురంగ యుద్ధవరిస్థితి చెయ్యి జారిపోకుండా, చేసుకొని కాలితొక్కి నిలిచి ప్రతిఘటించాలనే ఉద్దేశంతో మార్షల్ గుడేరియన్ టాంక్ కాల్బలదళాలను ప్రయోగించి హోరాహోరీగా ఎదురుదాడులు సాగిస్తున్నారని మాస్కోనుంచి రాయిటర్ ప్రత్యేకనిలేఖరి వ్రాస్తున్నాడు.

ఈ శత్రుదాడులు ఉధృతంగానే సాగుతున్నవి. నాల్గురందలమైళ్ల రంగంలో ఏవి ప్రమాదమైన స్థానాలో అక్కడనే జర్మన్లు పటుత్వంగా పోరాడుతున్నారు. ఈ రంగం పోమెరేనియా మొదలు కార్పేథియన్ పర్వతాల దక్షిణపాదాల వరకూ విస్తరించివున్నది. స్టాలిన్‌గ్రాడ్, బుడాపెస్టు, వార్సానగరాల వద్ద ఎంత భయంకరమైన యుద్ధం జరిగిందో ఈ స్థానాలలో ఇప్పుడూ అంతే భయంకరమైన యుద్ధం జరుగుతున్నది. అన్నిస్థానాలలోకీ బ్రెస్లా, గ్రాడెజ్జ్, దిసువ విస్తులాల వద్ద జరుగుతున్నది అతి దారుణమైన యుద్ధమేనని అంగీకరించవలసి వుంటుంది. జర్మనులు బ్రెస్లాను ఎంతకాలం వీలైతే అంతకాలం రక్షించుకుంటారన్న విషయాలలో సందేహమేమీలేదు. దిసువ సైలీషియా రాజధాని బ్రెస్లావద్ద దాదాపు లక్షమంది జర్మన్ సైనికులు పోరాడుతున్నారని అంచనా.

సాగాన్‌లో జర్మనుల పునఃప్రవేశం

జర్మన్ వార్తాసంస్థ ప్రధాన మిలిటరీ విలేఖరి మార్టిన్ హోలన్ స్లెబెన్ ఇలా వ్రాస్తున్నాడు: "నైస్, బోబర్ నదుల మధ్య జర్మనులు జయప్రదంగా ఎదురుదాడులు సాగించి సోమర్ ఫీల్డ్, సారా పట్టణాలను తిరిగి పట్టుకున్నారు. సాగాన్‌లో తిరిగి ప్రవేశించారు." ఈ శత్రు విజయ వార్తలను మాస్కో ప్రభుత్వం ధృవపరచడంలేదు.

పెట్టెట్‌కు ఆగ్నేయంగా, డాన్యూబ్ తీరరక్షణ స్థానమైన కొమార్నాకు తూర్పుగా ఫీరఫీరంగి, కాల్బలయుద్ధాలు సాగుతున్నవి. తూర్పు ప్రష్యాలో బ్రెస్లా ఆక్రమణకై యుద్ధం ఈరోజు మిన్నుముట్టి సాగుతున్నది. బర్లిన్‌కు ఆగ్నేయంగా 70 మైళ్లలో ఓడర్‌నది ఒడ్డున రష్యనులు స్థావరాన్ని ఏర్పాటుచేసుకున్నారని జర్మన్ విదేశ వార్తాసంస్థ ప్రకటన. ఈ స్థావరాన్ని న్యూబెన్‌దశగా విస్తరింప జేసుకోడానికి రష్యనులు ప్రయత్నిస్తున్నారు.

గ్రాడెజ్జ్ పట్టణంవద్ద జర్మనులు మహా తీవ్రమైన ప్రతిఘటనను సాగిస్తున్నారని సోవియెట్ అనుబంధ ప్రకటన. జర్మన్ బలాలు విస్తులానదిని దాటి పడమటి ఒడ్డున కాలుపెట్టినవి. వీటే వారిని రష్యనులు మరఫిరంగి కాల్పులతో నాశనం చేశారు.

బర్లిన్‌కు ఆగ్నేయంగా విమాన యుద్ధాల తీవ్రత ఎక్కువైంది.

కోరిగిడార్‌లో శత్రుస్థావరముల నిర్మూలన

మణిలా, ఫిబ్రవరి 19: జనరలు మెకార్థరు ప్రకటన యీలా చెబుతున్నది.

కొరిగిడార్ రక్షణల వెనుకను చెదరియున్న జపాను బలాలను నిర్మూలించే పనిని యిప్పుడు అమెరికనులు చేస్తున్నారు. మణిలా దక్షిణాన భోర్టు విలియం మాక్సీలీ నను స్థలం మిత్రవశమైంది. మణిలా ఆగ్నేయంలో లాగూనా అహుతాకి వాయవ్యంలోనుంచే హగోనాయిటాగిగ్ పట్నాలను కూడా మిత్రబలాలు ఆక్రమించాయి.

"లక్షరూపాయిలు కావాలి"

ఆంధ్రకాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుని విజ్ఞప్తి

బెజవాడ, ఫిబ్రవరి 20: (ఆంధ్రరాష్ట్ర) కాంగ్రెసు అసెంబ్లీ ప్రెసిడెంటు అయిన శ్రీ కే. చంద్రమౌళిగారు నేడు వర్కింగు కమిటీ సమావేశానంతరం యీ క్రింది ప్రకటనచేశారు:

ఈ అసెంబ్లీని ఏర్పాటు చేయుటకు శేషభక్త కొండ వెంకటప్పయ్యగారును శ్రీ కాశేశ్వరరావుగారును మార్గదర్శకులై చాలా సహాయం చేశారు. నిర్మాణ కార్యక్రమమును ఆంధ్రదేశమంతటా పట్టడంతో కొనసాగించుటకు వర్కింగుకమిటీ పూనుకొనివున్నది. ఆంధ్రదేశ మంతటా ఆయా కేంద్రములను ఏర్పాటుచేసి ఖాదీ దాబాధితులకు అన్నం పెట్టుటకును నిరుద్యోగులకు పని పాట్లు చూపించుటకును తోడ్పడాలి. పూర్ణ స్వరాజ్యం సంపాదించటానికి యిదే దివ్యమైన మార్గం. భారతదేశం స్వయం సమర్థంగా నుండాలని గాంధీజీ కోరుతున్నాడు. ఈ నిర్మాణ కార్యక్రమమునకు ఆంధ్రులందరు ఒకలక్షరూపాయలు త్వరలో వసూలుచేయవలెనని నిర్ణయించడమైనది. కాంగ్రెసుయొక్క ఉద్దేశ్యంతో, ప్రజాసామాన్యానికి ప్రత్యక్ష సన్నివేశం ఉండాలి.

భన్సాలీగారు బెజవాడలో జరుగుచున్న అసెంబ్లీసభకు వచ్చారు. శ్రీ గోపాలరెడ్డిగారు శ్రీ సీతారామశాస్త్రిగారు, శ్రీ చావలి సూర్యనారాయణగారు, శ్రీ కోశాలి అంజనేయులుగారు సభకు వచ్చారు. వర్కింగుకమిటీ సమావేశం యింకా జరుగుతూఉంది.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అసెంబ్లీ

బెజవాడలో వర్కింగుకమిటీ సమావేశం

(స్వకీయ విలేఖరి)

బెజవాడ, ఫిబ్రవరి 20: ప్రస్తుత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అసెంబ్లీ కార్యవర్గ సమావేశం నేటి సాయంకాలం కాంగ్రెసు అసెంబ్లీ ఆఫీసులో సమావేశం అవుచున్నది. కట్టూరి చంద్రమౌళిగారు అధ్యక్షత వహించుచున్నారు. ప్రత్యేక ఆహ్వానములు 15 మంది కాంగ్రెసు ప్రముఖులకు పంపించారు. చంద్రమౌళిగారు, త్రొవ్విడి లింగరాజుగారు, యస్. పంతీరెడ్డిగారు, యస్. రామస్వామిచౌదరిగారు, పి. రంగారెడ్డిగారు, తెన్నేటి విశ్వనాథంగారు, పల్లంరాజుగారు, యం. బాపినీడుగారు, కొల్లిపర సూర్యనారాయణచౌదరిగారు, ఏ. శాశేశ్వరరావుగారు బ్రహ్మానందరెడ్డిగారు, కట్టూరి సుబ్బారావుగారు, జి. నరసింహారావుగారు, (మద్రాసు) వేములపూర్ణయ్యగారు, ఇ. వెంకటరత్నం గారు, ఇస్మాయిల్‌గారు, విచ్చేసినవి. వీరుగాక ప్రత్యేకంగా ఆహ్వానింపబడిన వారిలో జి. సీతారామశాస్త్రిగారు, మోటూరు సత్యనారాయణగారు, వి. నారాయణమూర్తిగారు, (ఆ. భా. కార్మిక సంఘం ఆంధ్రశాఖ కార్యదర్శి), యస్. వి. యస్. ప్రసాదరావుగారు బి. హెచ్. భాస్కరరావుగారు, యెర్నేని సుబ్రహ్మణ్యంగారు, బి. వెంకటసుబ్బయ్యగారు (ఆంధ్ర కిసాను కాంగ్రెసు ప్రెసిడెంటు) టి. యస్. వెంకట సుబ్బయ్యగారు, వల్లభనేని సీతారామమ్మగారు విచ్చేసినవి.

కృష్ణాజిల్లా కాంగ్రెసు అసెంబ్లీవారు మరిపిళ్లచిట్టిగారి తోడ్పాటుతో వచ్చిన వారి కందరికి వసతిసౌకర్యాలు చేశారు.

వర్కింగుకమిటీ సభ్యులు కాశేశ్వరరావుగారి గృహమందు ఇష్టాగోష్టి సమాలోచనలు చేస్తున్నారు. గ్రామీణ పునరుద్ధరణకు గాంధీగారు నిర్ణయించిన కార్యక్రమమును, నిన్న గాంధీజీ చేసిన ప్రకటనను గమనించి ఏ విధంగా అనుసరించవలెనో ఆలోచిస్తున్నారు.

కార్యవర్గము నేడు మధ్యాహ్నం 1 గంటకు సమావేశమగును. గత 32 మాసములనుండియూ ఆంధ్రదేశంలో పరిస్థితులు ఏరీతిగా మార్పుచెందినవో చర్చిస్తాడు. 1942 సం॥ ఆంధ్ర కాంగ్రెసు వర్కింగుకమిటీలోనివారే చాలామంది యీ క్రొత్త కార్యవర్గములో చేర్చుకోబడినారు. 1944 సం॥ జూనుమాసంలో గడచిన రాష్ట్రీయ అసెంబ్లీ సమావేశం అమరావతిపురంలో జరిగింది. ఔమబాధితమైన విశాఖపట్టణం జిల్లాకు వెంటనే కొంత సహాయంచేయుటనుగూర్చి వర్కింగుకమిటీ ఆలోచించును.

సంజీవరెడ్డిగారితో కలిసికొని మాట్లాడగోరుచున్నామని కిసానుసభ ప్రెసిడెంటు న్నూ కార్యదర్శియున్నూ వ్రాశారు. సుందరయ్యగారు కూడా రెడ్డిగారితో మాట్లాడగోరిరి. వారితో రెడ్డిగారు నేడు మాట్లాడుతారు.

సాయంకాలం బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. రామమోహన లైబ్రరీలోలో కాంగ్రెసు నాయకులు ఉపన్యసిస్తారు.

జపాన్ పారిశ్రామికులు సంధిబేరాలు చేయవచ్చు

అమెరికన్ నౌకాదళ సేనాని అభిప్రాయం

ఇరోజిమాలో మిత్రసేనల పురోగమనం

గామ్, ఫిబ్రవరి 15: అడ్మిరల్ నిమిట్జు ప్రకటన యీలా తెలుపుతోంది.

ఇవోజిమాలో దిగిన అమెరికన్ బలాలు అక్కడ స్థిరస్థావరం ఏర్పరచుకోగల్గినవని. ఇవోజిమాలో యింకా యిప్పటికీ సంకుల సమరం సాగుచున్నది.

మిత్ర నౌకాబలాలు ఇవోజిమాలో సముద్రతీరాన పట్టుకోగల్గిన 4500 గజాల పొడవుగల స్థావరంనుంచి లోనికి పురోగమించి ఒక విమానాశ్రయం అంచున చేరారు. శత్రు శతఘ్నుల కాల్పులు అతి తీవ్రంగా సాగుతోంది. అమెరికన్ నష్టాలు కొద్దిగానేయున్నవి. రెండు చిన్న అమెరికన్ నావలు పాడైనవి.

జపాను నౌకాబలాలు

తృతీయ నౌకాదళాధిపతి అడ్మిరల్ హాల్సేగారు యీ వారపత్రికా ప్రతినిధుల సభలో ఇలా తెలిపారు. జపాను నౌకాబలాలు ప్రస్తుత చర్యల సమయంలో బయటికి వచ్చునని నేను నమ్మను. మనం వాటిని త్రవ్వి బయటికి లాగాలి. శత్రువుకు యిపుడు కొన్ని నావలే మిగిలియున్నాయి. అవికూడా మంచిస్థితిలో లేవు. సముద్రాధిపత్యాన్ని జపాను కొద్దికొద్దిగా గోల్పోవుచున్నదని యెంతటి మందబుద్ధియైన జపాను పౌరునికి సయితము బాగా తెలిసియేయున్నది.

జపాను పారిశ్రామికులు సంధిబేరాలు సాగింప బూనవచ్చు. వారి సామ్రాజ్యం శిథిలమై పోతూవుందనే భయంతో వారు మొదలు పెట్టవచ్చును.

S. S. S.

భారతదేశమంతా వేనోళ్ళతో పాటుచున్నది.

వినండి!

పుష్పపుష్పాన పడిన పొదలవేర చేరి ఆయా చీడను మీజ అల్పాధరసులు పట్టుకొని పట్టుచేయుట.

పొలములకు పొలములు పెరుగుచూ ఉన్నవి మీ పిల్లలు పెరుగు మీ పైరులు

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు.

బుద్ధిమంతుడుచేయు పొదుపరితనము

12 సంవత్సరములలో

రు 5 లు రు 7-8 లకు	పెరుగును.	
రు 10 లు రు 15 లకు	,,	
రు 50 లు రు 75 లకు	,,	
రు 100 లు రు 150 లకు	,,	
రు 1,000 లు రు 1,500 లకు	,,	
రు 5,000 లు రు 7,500 లకు	,,	

దొరదు చోట్లు—పోస్టాఫీసులు, సేవింగ్సు బీరోలు, అధికారము పొందిన యేజంట్లు.

A. A. & S. N. S—9

గంటలపంచాంగం

తారణ సం॥ ఫాల్గున శు॥ దశమి 1945 సం॥ ఫిబ్రవరి 21 బుధవారం
బు॥ న రా॥ 8-46 సూ॥ రా॥ 10-4 వర్జ్యం రా॥ 6-26 మొ.
శు॥ ఏకాదశి ఫిబ్రవరి 22 గురువారం
శు॥ ఏకాదశి రా॥ 3-10 ఆర్ద్రా రా॥ 9-59 వర్జ్యం ఉ॥ 8-0 వరకు.

ఆంధ్రపత్రిక
తారణ సం॥ ఫాల్గున శు॥ దశమి
బుధవారము

శాంతి సమరములు

"నిశితరంగాలలో జర్మనులపై యుద్ధం ఆఖరిఘట్టంలో పడింది. కొన్ని సంవత్సరాల క్రితం మనం ఈ యుద్ధాన్ని గెలవడం సాధ్యపడదేమోఅని కూడా తోచింది. కాని ఇప్పుడు మనం ఓడిపోవడం అసంభవం అని తోస్తూవుంది. తూర్పున రష్యన్ సేనలు సాధించిన విజయాల ఫలితంగా అంతిమవిజయం కనుచూపుమేరలోకి వచ్చింది." పశ్చిమరంగంలో బ్రిటిషు సర్వసేనాని ఫీల్డుమార్షల్ మాంట్గమరీ, తన అధ్వర్యంకింద ఉన్న సేనలకు ఇచ్చిన సందేశంలో ఈ విశ్వాసాన్ని ప్రకటించినాడు. పోయిన డిసెంబరులో జర్మన్ సేనలు పశ్చిమ రంగంలో ప్రచండంగా ఎదురుదాడుల సాగించి మూడు వారాల పర్యంతం మిత్రసేనల చీకాకు పరచడంతో యుద్ధ గమనమే మారిపోయే స్థితి ఏర్పడిందా అనే అనుమానం సైనిక నిపుణులకు సైతం కలిగింది. జర్మనీ సైనిక బలం క్షీణించి పోలేదు సరిగదా యుద్ధవ్యూహాన్ని మార్చగలస్థితిలో ఉందనీ, జర్మనీ పతనం అనుకొన్నంత త్వరగా జరగకపోవచ్చుననీ విషయజ్ఞులు అభిప్రాయపడినారు. కాని జనరల్ ఐసెన్‌హోవర్, ఫీల్డుమార్షల్ మాంట్గమరీల ప్రతిభావిశేషాల ఫలితంగా యుద్ధగమనం పూర్తిగా మారిపోయినది. జర్మనీ పతనం సందేహించిన వారందరికీ మిత్ర విజయం సాధ్యమేగాక అనివార్యం అని కూడా స్పష్టమైంది.

కాని జర్మనీలో అంతర్యుద్ధం బయలుదేరి, క్రాంతి ప్రజ్వరిల్లి హిట్లర్ వర్గపతనం అనుకొన్నదానికంటే ముందుగానే జరుగవచ్చునని భావించి యుద్ధ కృషి విషయంలో ఏ మాత్రం అశ్రద్ధచేసినా "కనుచూపు దూరంలోకి వచ్చిన యుద్ధాంతం" చెయ్యి జారిపోవచ్చును. 1918 లో మాదిరే జర్మనులు తలొకదారీఅయి మిత్ర సేనలకు లొంగిపోతారని భ్రమించరాదు. జర్మను ప్రజలు పడుతూఉన్న కష్టాలగురించీ, అనుభవించుతూ ఉన్న బాధలగురించీ, తత్ఫలితంగా ప్రజాబాహుళ్యంలో ఏర్పడిన విరుత్సాహం గురించీ ఈ శుభ్ర విపరీతంగా ప్రచారం జరిగింది. "అయిదేళ్లు పర్యంతం అష్టకష్టాలు అనుభవించిన ప్రజలు ఇంకొంతకాలం ఈ విషమ అవస్థల సహించగలరు? వీటన్నింటికి బాధ్యుడైన నాజీ నాయకులపై తిరుగబడి, వారిని పదభ్రష్టులుచేసి, వారిస్థానే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకొని సంధికి రావచ్చునని ఆలోచించగలరు" అంతకాలం క్రిందట మిత్ర నాయకులు తలంచి ఉండిరి. ప్రజల జీవితాలపై నాజీ అధికార వర్గానికి గల పట్టు, జర్మన్ ప్రజల మనస్తత్వం, హిట్లర్‌పై గావింపబడిన విఫలహత్యా ప్రయత్నాలు— వీటన్నింటినీ గమనించితే జర్మన్ ప్రజ తమంతట తాము 'శరణార్థి' అంటారు అని తలంచడానికి వీలు లేదు. ఇందుకు తోడుగా జర్మనీ నిర్నిబంధంగా లొంగిపోనా లని కోరుతూ అగ్ర రాజ్యాలు క్రైమియా సమావేశానంతరం చేసిన ప్రకటన జర్మన్ ప్రజల్లో నాజీప్రభుత్వంపై తిరుగుబాటును ప్రోత్సహించుటకు ఏమాత్రం ఉపయోగపడదు.

యుద్ధానంతరం జర్మనీని ఏవిధంగా చూడాలి అనే విషయంలో పెద్దలు ముగ్గురూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు యాల్టా ప్రకటన తెలిపినా బ్రిటనులోనూ, రష్యాలోనూ ప్రచారంలో ఉన్న వాదాలు ఇప్పటికీ భిన్నంగానే ఉన్నాయి. జర్మనీని జీవచ్ఛవంలా చేయాలని, బ్రిటనులో అధిక సంఖ్యాకుల అభిప్రాయం. అదిలో జర్మను ప్రజలపై కూడా ప్రతీకారంతీసుకోవాలని వాన్‌సిట్రాట్ ప్రభృతులు సూచించి ఉన్నారు. జర్మనీ ఆక్రమణ విషయంలో అంగీకారం కుదిరిందే గాని, తిరిగి జర్మనీని ఏ విధంగా వుంచాలి అనే విషయంలో భిన్నాభిప్రాయాలకు ఇప్పటికీ తావు లేకుండా పోలేదు. కనుకనే కాబోలు ఆ విషయంలో యాల్టా ప్రకటన సందిగ్ధంగా వున్నది. మరో సంగ్రామాన్ని నివారించడానికి అవసరమైన చర్యలను అన్నింటినీ తీసుకోవలసిందే. అది ఎవ్వరూ కాదనరు. కాని తిరిగి 1919 లో చేసిన పొరపాటునే అగ్రరాజ్యాలు చేయ వచ్చుననీ, అప్పుడే మూడవ ప్రపంచ సంగ్రామానికి బీజములు పడుతున్నవని ఆందోళన చెందుటకు అగ్రరాజ్యాలు మరీ ఈ మధ్య అనేక ఆధారములు కల్పించినవి.

గత మాసంలో ప్రభువు సభలో జరిగిన యుద్ధచర్చ సందర్భంలో ప్రసంగిస్తూ లెంపుల్‌వుడ్ ప్రభువు జర్మన్ ప్రజల హృదయాలను జయించాలంటే యుద్ధానంతరం జర్మనీని ఏవిధంగా చూస్తారో ఆ విషయాలను వెంటనే విస్పష్టంగా ప్రకటించడం అవసరం, మంచిది అని హెచ్చరించినారు. నాయకత్రయం ఈ విషయం నిర్లక్ష్యించి, జర్మనీ ఆక్రమణ పూర్తి అయ్యేవరకూ ఈ షరతులను బహిరంగపరుపకుండుటకు నిర్ణయించెను. అందువల్ల జర్మను ప్రజలు తమ నాయకులను వదలి మిత్రసేనలకు అనుకూలంగా మారవచ్చునను ఊహ కైననూ తావు లేకుండా పోయింది. జర్మనులు ఆఖరువరకూ ప్రాణాలకు తెగించి యుద్ధం సాగించవచ్చు. తూర్పురంగంలో సోవియట్ సేనలు బర్లీన్ను సమీపించుతూ ఉన్నకొద్దీ జర్మను సేనల ప్రతిఘటన తీవ్రమవుతూ ఉందన్న వార్తలు పైపైయాన్నే ఋజువుచేస్తూఉన్నవి. గత ఆరు మాసాల్లో రష్యను సేనలు అద్భుత సైనిక విజయాలను సాధించినవి. ఒక మాసం క్రితం రష్యనుల అప్రతిహతమైన, అద్వితీయమైన విజృంభణ, పోరాటం చూస్తే బర్లిన్ పతనం రేపో మాపో అన్నట్లుండెను. కాని యుద్ధం ముగింపు ఘట్టం దగ్గరపడుతున్న కొద్దీ జర్మను ప్రతిఘటన తీవ్రతరమౌతూ వుంది.

అందుకు అనన్యసామాన్య సైనిక సన్నాహముల విషయమై యాల్టాలో జరిగిన నిర్ణయాలు అప్పుడే ఆచరణలోకి వచ్చాయి. క్రైమియా సమావేశానంతరం చర్చిల్, రూజ్‌వెల్టు, స్టాలిన్ ప్రకటించిన విశ్వాసాన్ని తిరిగి మాంట్గమరీ వెల్లడించినాడు. సైనిక బలాధిక్యతతో జర్మనీని ఆక్రమించి తిరిగి తలెత్తకుండా అణచివేయవచ్చును. కాని అది యుద్ధాంత మని భ్రమింపరాదు. అది కేవలం తాత్కాలిక విరామమే యని గ్రహించుట మంచిది.

యూరపు యుద్ధం ముగిసిన తరువాత జపాను యుద్ధం తీవ్రతర మౌనర్చి శీఘ్రంగా ముగించివేయడానికి సర్వసన్నాహములూ విశ్వప్రయత్నములూ చేయవచ్చును. కేవలం టోకియోలో మిత్రపతాకాల ప్రతిష్ఠించడమే తమ లక్ష్యంగా పెట్టుకొని యుద్ధం సాగించితే యుద్ధఫలితాలు గర్వింపదగినవి కాజాలవు. యుద్ధాన్ని వేరు చేయడానికి వీలులేనంతకాలం యూరపు, ఆసియాలనూ ఒకే యూదిరిగా చూచుట తప్పని సరి. నేటి యుద్ధానికి భావిశాంతికీ సర్వశక్తుల సమీకరణ జరగవలె నంటే ప్రపంచ ట్రేడ్ యూనియన్ సభకు చైనా ప్రతినిధిగా వెళ్లిన ల్యూ దెప్పినట్లు భారతదేశంలో పరిష్కారం కుదరాలి. యూరప్ రాజకీయ వేత్తలు "యూరప్ తమకు ప్రధానం" అనే డగ్లస్ ఆఫ్ అథాల్ మనః ప్రవృత్తిని వదలి పరాధీన ప్రజలతరఫున మహాత్ముడు గావించిన విజ్ఞప్తిని పాటించుట మంచిది. సైనిక విజయం విజయం కాదనీ, యుద్ధాంతం కనుచూపులో ఉందిఅని సైనిక వర్గాలు వెలిబుచ్చే ఆత్మసంతృప్తినే తామూ వెలిబుచ్చిన ప్రయోజనం ఏమీ లేదనీ శాంతిని జయించినగానియుద్ధాన్ని జయించలేమనీ రాజ్యాంగ తంత్రజ్ఞులు, భావి ప్రపంచ 'నిర్మాతలు' గ్రహించి ప్రవర్తించుట శాంతి భద్రతలకు మంచిది.

'వ్యవధికొరకు జరిగిన అరెస్టు'

బాబు పురుషోత్తమదాసు టాండన్ ప్రకటన

అలహాబాదు, ఫిబ్రవరి 19: కాశీయాత్రలో జిల్లా హిందీ సాహిత్య సమ్మేళనమునకు అధ్యక్షత వహించిన తరువాత గొరఖ్‌పూరులో తన్నే పరిస్థితులలో అరెస్టుచేశారో బాబు పురుషోత్తమదాసు టాండన్ గారు నేడు పత్రికా ప్రతినిధులకి క్రింది విధముగా వివరించి చెప్పిరి. నన్ను 129 వ సె. ర. నిబంధన ననుసరించి అరెస్టుచేసిరి ప్రజాక్షేమమునకును, యుద్ధమును సమర్థంగా నిర్వహించుటకును భంగకరముగా ప్రవర్తించితిని, ప్రవర్తించుచున్నాను, మేడా ప్రవర్తింపబోవుచున్నాను అను కారణమున నన్ను 14 రోజులు డిటెయిన్ చేయుచు అడిమనల్ జిల్లా మేజస్ట్రేటు తరువాత ఉత్తరవు చేసెను. కొన్ని మరతులపై నన్ను అరెస్టుచేయుటకు ఉత్తరవులు జారీ యయ్యెననియు, (ఈ మరతు లేవో నాకు తెలియవు) గత రోజు నేను గావించియుండిన ఉపన్యాసము పరిశీలింపబడుననియు, అటుతరువాత నన్ను ప్రాసిక్యూటు చేయుటో లేక మరియొక ఉత్తరవు గావించుటో జరుగునని గూడ నాకు తెలిసెను. నేను నేరము చేసితినో చేయలేదో అధికారులకు స్పష్టం కాలేదనుట విశదము. వ్యవధికొరకును, విషయమును యింకా విచారించుటకును వారు నన్ను అరెస్టు చేసిరి." (అ. ప్రె)

జనరల్ ఫ్రాంకోపై రష్యన్ల అభియోగం

లండన్, ఫిబ్రవరి 19: జనరల్ ఫ్రాంకో స్పెయిన్‌ను రాజకీయంగానూ ఆర్థికంగానూ హిట్లర్ చెప్పు చేతల్లో పెట్టాడనీ, స్పెయిన్ సైన్యాలు తూర్పురంగంలో యుద్ధం చేస్తున్నాయనీ, స్పెయిను కార్మికులచే జర్మన్ ఫాక్టరీలలో బలవంతంగా పనిచేయిస్తున్నాడనీ, స్పెయిన్ తాలూపు నాకా కేంద్రాలను జర్మన్ సబ్మెరైన్ల వాడుకకు ఇచ్చాడనీ, విదేశాలలోని స్పెయిన్ రాయబారులను హిట్లరుకు గూఢచారులుగా ఉంచాడనీ 'ప్రావ్‌డా' పత్రిక ప్రకటించింది.

రైల్వే బడ్జెటు: అసెంబ్లీలో చర్చ

ఢిల్లీ, ఫిబ్రవరి 19: నేడు ఢిల్లీ అసెంబ్లీలో రైల్వే బడ్జెటునుగూర్చిన చర్చ జరిగింది.

సర్ హెన్రీ రిచర్డ్సనుగారు

యూనాటెడ్ యుదభ్యర్థి తరఫున సర్ హెన్రీ రిచర్డ్సనుగారు యిలా చెప్పారు:

"అరునవల తరునవల పరిహారార్థంగా నిల్వచేయబడే ద్రవ్యవిధిని యథాప్రకారంగా రైల్వేశాఖకు ఉంచడం చాలా వివేకమైనపని. యుద్ధానంతరం రైల్వేలకు ఇవ్వవున్నంత ఆదాయం ఉండదు. ఆదాయం తగ్గుకుంటిగాని, ఖర్చులు యథాప్రకారంగానే ఉంటాయి. వాగన్లు మాత్రం ఇంకా తక్కువైనాయి అని రైల్వేశాఖసభ్యుడు చెప్పుచున్నాడు. యుద్ధావసరాలకు వాగన్లు ముందుగా సప్లయి కావలసినదే గాని, ప్రజల అవసరములను కూడా గమనించి సరకుల రవాణాలను చురుకుగా చెయ్యడానికి ఏర్పాట్లు చెయ్యాలి.

టి. టి. కృష్ణమాచారిగారు

రైల్వే ఆదాయంలోనుండి కేంద్ర ప్రభుత్వపు మూల ఖజానాకు రూ 32 కోట్లు యివ్వడమైనది. ఈ మొత్తం స్థిరంగా ప్రతి సంవత్సరం జమకట్టబడే మొత్తముగా నమ్మునా? రైల్వే ఆదాయం హెచ్చువప్పటికీ కేంద్ర ఖజానాకు అంతకంటె హెచ్చు మొత్తం సమర్పించరా? వారు రైల్వే ఇంజనులు అరువు కవులు మరతుమీద ఇండియాకు పంపియు చేయబడెను. అని తిరిగి యుద్ధ శాఖవారి ఉపయోగార్థం మధ్యప్రాచ్య ప్రాంతాలకు పంపబడెను గదా! కాబట్టి ఒకవైపున జమవ్రాసి ఇంకొక వైపున బర్చు వ్రాయవలసింది కాని, ఇజనల కొరకైన రూ 98 కోట్ల ఖర్చు ఏవిధంగా బడ్జెటులో కన్పించగలదు? ఇండియా సైనికశాఖవారి సేనలు, సామగ్రులు రైళ్లమీద పోతున్నందుకై సంవత్సరానికి రూ 17 కోట్లు ఆదాయం వస్తుంది. అమెరికను సైనికశాఖవారి రహదారీ మూలంగా రూ 8 కోట్లు వస్తుంది. ఈ రూ 20కోట్లు జమకట్టి యుండవలసింది.

అనంతశయనం అయ్యంగారు

ఈదేశపు రైల్వేకార్మిక జనం అంతా భారతీయులే కాని. రైల్వే డిపార్టుమెంటు ఉన్నతాధికార పదవులలో నాలుగో వంతు యూరోపియనులున్నారు. వారే రైల్వే పరిపాలనకు నిర్ణయకర్తలు. అందువల్ల రైల్వేల యాజమాన్యం సిబ్బందిలో నూటికి 99¾ వంతు భారతీయులే అని రైల్వే సభ్యుడన్నాడు. నేను కోరేది ఏమిటంటే, పై పైత్తనం గల పదవులలో ఉండే నూటికి ¼ వంతు సిబ్బందీ మాకు యిచ్చి మిగిలిన నూటికి 99¾ వంతు క్రింది ఉద్యోగాలలో యూరోపియనులనే నియమించవలెను (సభలో నవ్వు) ఆస్ట్రేలియాలో కూడా విమానాలు నిర్మిస్తున్నారు. అటువంటి స్థితిలో ఇండియాకు కావలసిన రైలు ఇంజనులను ఇంకా విదేశాలనుంచి తెప్పించడం గొప్పగా చెప్పుకోదగిన విషయంకాదు. రైల్వేలన్నీ ప్రభుత్వశాఖలో నికి రావడంచేత ఇండియాలోని రహస్తాలను రూ 400 కోట్ల ఖర్చుతో వృద్ధిచేసి, బిజెకీ కంపెనీల మోటారులను దినమతిచేయాలని సంకల్పించారు. జాతీయ ప్రభుత్వంఏర్పడితేనేగాని రహస్తాల అభివృద్ధికి పూనుకొనుటకు వీలులేదని ఆక్షేపిస్తున్నాను.

ఫ్రాంస్ ఆంధోనీగారు:—రైల్వే నవుకరీలయందు ఒకవంతు నవుకరీలు ఆంగ్లో యిండియనులకు యివ్వాలనే నిర్ణయం ఉందికాని రైల్వే బాయిలర్లను తయారు చేయునట్టి తాతాకంపెనీలోకూడా ఆంగ్లో యిండియనులు నియమింపబడవలెననే మరతు ఉన్నదా?

నాపునన్ గారు

ముస్లిలీగు సభ్యులైన నాపునన్ గారు యిలా అన్నారు:

సివిలు ప్యాసెంజర్లు చాలామంది రైల్వే ప్రమాదాలవల్ల మరణించారు. ఈ విషయంలో రైల్వేఅధికారులు చాలా నిర్లక్ష్యంగా యున్నారు.

బెంగాలుగారు: మీరు అలా అనడానికి కారణం ఏమిటి?

నాపునన్ గారు: సివిలు ప్యాసెంజరులే ఎక్కువగా మరణించారు. మిలిటరీరైళ్లలో ప్రమాదాలు లేవు.

సర్ అబ్దుల్ హాలీంగజ్నవీగారు

ఏదో ఒక రైల్వే కంపెనీ డైరెక్టర్ల బిటింగులో మేనేజింగు డైరెక్టరు నివేదిక చదివినట్లుగా బెంగాలుగారు ఉపన్యసించారు. తమ అధికారకాలంలో రైల్వేలపల్ల చాలా లాభం వచ్చిందని చెప్పుకొన్నాడు. కాని మూడో తరగతి ప్రయాణికుల ఆరోగ్యములను తొలగించడానికి పూనుకొనకుండా రైల్వే రేట్లు వృద్ధి చేశారు.

బద్రీదత్తు పాండేగారు

రైల్వే ఉద్యోగులు ప్రయాణికుల విషయంలో మర్యాదగా ప్రవర్తించడంలేదు. ప్రయాణికుల సౌఖ్యసౌకర్యములనే లక్ష్యం చేయడంలేదు.

చర్చిల్, భారతీయుల మొదటి శత్రువు

బర్మింగ్‌హాం భారతీయ సభలో డా॥ ప్రేమ్ ప్రసంగం

బర్మింగ్‌హామ్, ఫిబ్రవరి 18: "బ్రిటనులో నివసిస్తున్న భారతీయులు తాము పట్టి దేశంలో ఉన్నందుకు గర్వించడంలేదు. గౌరవ ప్రదంగా నూ ఎంచుకోవడంలేదు. నా ఉద్దేశంలోనూ, ఇంకా లక్షలకొలది భారతీయుల ఉద్దేశంలోనూ చర్చిల్ శత్రువులలో మొదటివాడు. తర్వాత ఎవరో ఉన్నాడు. అతడు కొన్ని విషయాలలో ఖ్యాతికెంచాడు. మరికొన్ని విషయాలలో పేరు పడ్డాడు" అని బర్మింగ్‌హాం భారతీయ సంఘ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ ఆ సంఘం తాలూకు వార్షికోత్సవ సందర్భంలో మాట్లాడుతూ అన్నాడు.

చాలామంది బ్రిటిషు సైనికులూ, నావికులూ, వైమానికులూ భారతీయులతో బ్రిటిషువారికి ఉండే సంబంధబాంధవ్యాలు చెడడానికి కారకులైనారనీ, భారతదేశాన్ని తొక్కిపారేయాలనే బ్రిటిషు రియాక్షనరీలు ఉన్నారనీ అతడన్నాడు.

మరొకవైపున తాము భారత స్వాతంత్ర్యాన్ని కాంక్షిస్తున్నట్లు బహిరంగంగా చెప్పుకొనే బ్రిటిషువారుకూడా ఉన్నారనీ, వాళ్ళకు వర్ణవివక్షత సుతరాంసరిపడదనీ, భారతీయులు ఒకరికొకరు స్నేహంగా సాయిలా పాయిలాగా ఉంటున్నారనీ అతడన్నాడు.

త్వరలోనే ఈ యుద్ధం ముగుస్తుంది. విజయం ప్రాప్తిస్తుంది ఆ విజయం, నా ఉద్దేశంలో ఫాసిజంమీదకాదు, జర్మనీ జపాన్‌లమీదనే అని అతడన్నాడు.

పాట్ స్విట్జర్లాండ్‌లో లేదు.

జూరిచ్, ఫిబ్రవరి 19: జర్మన్ రైస్‌బాంక్ మాజీ అధ్యక్షుడు డాక్టరు పాట్ స్విట్జర్లాండ్‌లో లేడని అధికారరీత్యా తెలిసింది.

ఫ్రాన్సు, లెబనాన్ల మధ్య సంప్రతింపులు

లండన్, ఫిబ్రవరి 19: సిరియా, లెబనాన్ల ప్రభుత్వాలకూ ఫ్రెంచి తాత్కాలిక ప్రభుత్వానికీ మధ్య సంప్రతింపులు జరిగే అవకాశాలు కనపడుతున్నాయి.

యన్. యం. జోషిగారు

యీదేశంలోని రైల్వే కార్మికుల భారమును ప్రజలు భరింపగల్గుచున్నారని బెంగాలుగారు అన్నారు. కాని, యీ మాట నిజంకాదు. రైల్వే కార్మికులకు ఇప్పుడు పనియన్నూ బాధ్యతయన్నూ యెక్కువైనది గనుక వేతనము కూడా హెచ్చించాలి. ధరలు హెచ్చినప్పటికి రైల్వే కార్మికుని జీతాలు హెచ్చలేదు. రైల్వే సేవకులచేత రోజుకు 12 గంటలు పనిచేయిస్తున్నారు. కాని రోజుకు 8 గంటలకంటె యెక్కువ కాలం పనిచేయించరాదు.

జి. రంగయ్య నాయుడుగారు

గద్దె రంగయ్య నాయుడుగారు యిలా ఉపన్యసించారు:— ప్రజాసేవ చేయుచు, విశేషంగా రైల్వేప్రయాణాలు చేయుచున్న నాకు ప్రయాణికులు పడే బాధలు అవస్థలు తెలుసు. కాని, యీ దురవస్థలను తొలగించుటకు రైల్వేశాఖవారు యేమియున్నూ పూనుకొనటంలేదు. బస్సు సర్వీసులనుకూడా రైల్వే అధికారులే నడిపించడం నేను ఆమోదించను. కొన్ని భారతీయ బస్సుసర్వీసు కంపెనీలకు లైసెన్సులను తీసివేశారు. ఇంగ్లీషు కంపెనీలకు బస్సు లైసెన్సులను ఇచ్చి ప్రోత్సాహం చేస్తున్నారు. ఈ రైల్వేబడ్జెటు యూరోపియనులకు శ్రేయస్కరంగా ఉన్నది. కాని, భారతీయులకు కాదు.

సర్ ఎడ్వర్డు బెంథాలుగారి సమాధానం

యుద్ధరవాణాశాఖ సభ్యులను సర్ ఎడ్వర్డు బెంథాలుగారు సభ్యులవాద తర్కములకన్నింటికి సమాధాన మొసంగుచు యిలా అన్నారు:

ప్రస్తుతం యీ సంవత్సరం రైల్వే బడ్జెటులో ముఖ్యాంశము ఏమిటంటే రైల్వే వాగనులను బండ్లను నిర్మించడం అందుకు కావలసిన ద్రవ్యమును మంజూరు చేయడం అయినప్పటికి ఇంజనులు వాగనులు ఇంకా తక్కువ వుతాయి. ఈ సంవత్సరం మధ్యలో బయటి దేశాలనుంచి వాగనులు ఇంజనులు కొన్ని దినుమతికావలవు. కృష్ణమాచారిగారు యీ రైల్వేబడ్జెటు లెక్కలలో మోసం ఉన్నదన్నారు. కాని అటువంటిది ఇందులోలేదు. రైల్వేశాఖ స్థానిక ఖజానా కమిటీవారు రైల్వేలలెక్కలు సక్రమ పద్ధతులలోనే ఉన్నాయన్నారు. రైల్వేలు ప్రభుత్వఆదాయానికట్టుగా మిగులైనట్లుగానే రోడ్డుమీదా ప్రభుత్వానికి స్థిరమైన మంచి ఆస్తిగాఉండాలని కోరుచు సర్దారు వృద్ధనయ దలంచితిని. రైల్వేబోర్డు మెంబరను సర్ హ్యూగ్ లేపరుగారు ఉద్యోగంనుండి త్వరలోనే విరమిస్తున్నారు.

లక్ష్మీకాంతం హత్యకేసు

సాక్షి విచారణ

చెన్నపురి, ఫిబ్రవరి 20: లక్ష్మీకాంతం హత్యకేసులో రామన్న అనే ప్రాసిక్యూషను సాక్షిని ఇవాళ చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు విచారించారు. విచారణ 12-15 గం॥ లకు ప్రారంభించారు. ఇవాళ పత్రికలవారికి న్యాయమందిరములకు విడ్రాతిగా చోటు ఏర్పాటుచేశారు. పోలీసు బందోబస్తు బాగాచేశారు. ముద్దాయిలు 8 మంది వేరుకు తీసుకువచ్చి బల్లమీద కూర్చోబెట్టారు.

క్రౌన్ ప్రాసిక్యూటరు గోవిందమీనన్ గారి ప్రశ్నలకు సాక్షి రామన్న పకుసగా ఇల్లా సమాధానాలు చెప్పాడు: "నేను తిరుమనాపల్లి జిల్లా వాణ్ణి. 1936 లో మద్రాసుకు వలసవచ్చాను. శ్యామూతో పదిరూపాలు కలని ఉన్నాను. తర్వాత 1936 లో స్వంత ఊరుకుపోయి కాఫీహోటలు నడిపాను. అందులో చేతులు కాల్చుకొని 1940 లో మద్రాసు చేరి, శామా పాపాయిటరయిన భారత్ పిక్చర్సులో చేరాను. 42 లో రాంరహీం చిత్రానికి సంభాషణలు వ్రాశాను ఆకాలంలో భాగవతర్, కృష్ణన్, శ్రీరాములు నాయుడు, ఆర్య పిరశినన్ లను ఎరుగుదును. శినన్ జాన్నే హితుడయ్యాడు. జపానుబాంబులు భయంకరాలలో నేలంపల్లి శ్యామూతో బస ఏడాది కాలక్షేపం చేశాను. మద్రాసు యునైటెడ్ ఆర్టిస్టు కార్పొరేషనులో శ్యామాద్వారా రాజా భర్తృహరికి కథవ్రాశాను. ఏనాదినాయుడార్ కథ వ్రాయడానికి 44 లో మళ్లీ మద్రాసువచ్చాను. అప్పుడు ఫట్‌పట్ 19 న్యూస్ట్రీట్‌లో ఉన్నాను. ఆ ప్రాంతాలకు వచ్చినపుడు శినన్ నన్నుచూసి పోకూ ఉండేవాడు. తర్వాత దేవదాసి నాటకం వ్రాశాను. పి. ఎస్. మణిఅనే అతను రాంరహీం కంపెనీలో ఒకభాగస్వామి. అతను పకరువాకం సవరణతెరు మార్గవీధిలో ఉన్నాడు. ఈదఫా నేను అతని ఇంట్లో బసచేశాను. ఇప్పుడు అక్కడే బసచేస్తున్నాను. అక్కడికి తరుచు శినన్ వస్తూ ఉండేవాడు. శినన్ ద్వారా లక్ష్మీకాంతం పరిచయమైంది. లక్ష్మీకాంతం తన స్వీయచరిత్ర వ్రాయవలసిందిగ నేమూసంలో నాకు కొన్ని పత్రాలు ఇచ్చాడు. తర్వాత మిగతావి ఇస్తానన్నాడు. కాని అతను పత్రికనడిపే సన్నాహాల్లో మునిగిపోయాడు. నేను రాంరహీంకథ వ్రాయడంలో నిమగ్నుణ్ణయాను. తరువాత అది పడనేలేదు. తన సహోద్యోగులతో లక్ష్మీకాంతం సినిమా తూదు అనే పత్రికను నడుపుతున్నాడని శినన్ నాతో అన్నాడు. చూచాలా శినన్ బలవంతుడు, కుస్తీపడతాడు. హిందూముస్లిం కలహాల్లో తాను పని చేసి ఉండుటంవల్ల ప్రజలు తన్నుచూస్తే భయపడతారనేవాడు. మంచి పలుకుబడిఉంది. లక్ష్మీకాంతానికి చాలామంది శత్రువులున్నారు. వారి బారినుండి తప్పుకొనడవలసిందిగ లక్ష్మీకాంతం కోరాడనీ తాను ఆ భారం వహించానని శినన్ చెప్పాడు. తర్వాత లక్ష్మీకాంతం 'హిందూసేవకన్' పెట్టాడు. ఆ పత్రిక అసెంబ్లీ ఎలెక్షన్సు పట్టాలకు తన కిస్తానని కూడా అన్నాడు. కాని పత్రిక పెట్టాక ఎలెక్షన్సు ఇవ్వలేదు అతను మాట నిలుపుకోలేదనీ, తనపట్ల కృతజ్ఞత చూపలేకపోయాడనీ, ఆతడు యోగ్యుడనీ, ఇతరులు గూడా అభిప్రాయంగా అనుకుంటున్నారనీ శినన్ అన్నాడు. ఇతరులనగా అతను పేపర్లో వ్రాసిన సినీమా నటులు. లక్ష్మీకాంతం బాగా డబ్బు సంపాదించాడు. మిగతా సినీమానటులదరిని చూసినట్లే చూడ్డామనుకుంటున్నాడు." నా తర్వాత కాబోతాడు. అని శినన్ నాతో అన్నాడు తన ప్రతాపాన్ని చూచి తనకు ఆర్యవీరన్ అనే బిరుదు ఇచ్చారట. శినన్‌కు చాలా నేరాల్లో సంబంధం ఉంది.

కోర్టుపని ఎక్కడ్ని నేరాలను ప్రస్తావించటం అది క్రిమినల్ అనటం ఉచితంకాదని శినన్ న్యాయవాది ఆక్షేపించాడు.

ముద్దాయిల శుభ్రత, చర్యల లెఖపటానికి, శినన్ ఇతరులతో చెపుతూన్నమాటల నుదహరించటం ఉచితమేనని, ఇతడు లక్ష్మీకాంతానికి శత్రువని చెప్పటానికి ఈ విషయాల ప్రస్తావించుటకన్న తమ భావం భిన్నంకాదని క్రౌన్ ప్రాసిక్యూటరు తెలిపాడు.

కోర్టువారు ఈ నేరానికి పూర్వరంగాలను అంతగా నొక్కి తడవనక్కర్లేదన్నారు.

క్రౌన్ ప్రాసిక్యూటరు ప్రశ్నలు, సాక్షి అడిగినకేమో చెప్పినట్లు, మళ్లీ అడుగుతున్నట్లు ఉందంటాడని డిఫెన్స్ న్యాయవాది అన్నాడు.

తరువాత సాక్షి ఇల్లా చెప్పాడు: "లక్ష్మీకాంతం మూడునాళ్లు నన్ను అన్నాడు. దీనికి నేనూ నాకు మర్యాదా చెయ్యలేదు. అతనిదగ్గిర అనుకూల పిత్తులు వుండ, కాని అంతంలో నష్టపోలేదు. నా దగ్గిర వున్న నిడమైన పిస్తోలుకు లక్ష్మీకాంతం తప్పించుకోలేదు" అని శినన్ చెప్పాడు. ఈ విషయాలన్నీ నుడిగి నేను చెప్పలేను. శినన్ అంటే నాకు భయం. అందువల్ల ఇతనిస్నేహం నాకు కద్దబ్బా, తప్పటం లేదనీ అప్పుడప్పుడు మణితో అంటూ వుండేవాణ్ణి. అతనికోసం నేను దేవుణ్ణిచేశాణ్ణి కాదు. అతడే నాకోసం వచ్చేవాడు.

నవంబరు 8 వ తేదీ 9 గంటలకు ఫట్‌పట్ నా ఆఫీసుకు వెళ్లాను. 11 గంటలకు తిరిగివచ్చాను. శినన్ పని నిమిత్తమై అందే వచ్చిపోయాడని మణి చెప్పాడు. నాతో చెప్పింది. ఆ సాయంత్రం 4½ గంటలకు నా ఇంట్లో మేడమీద ఉన్నాను. రామన్నా, రామన్నా అనుకుంటూ శినన్ మేడమీదికి వచ్చాడు. పైకిరాకుండా నీ చెయ్యి ఇల్లా ఇయ్యి అని నా చెయ్యి గాట్టిగా పట్టాడు, అప్పుడు అతని మొహం భయంకరంగా ఉంది. నా చెయ్యి పుచ్చుకొని "తీత్తుపుట్టేక్" (తీరిపోయింది) అని అన్నాడు. ఏమిటి అని నేనడగగా లక్ష్మీకాంతాన్ని తుదముట్టించాను అన్నాడు. ఎవరుచంపారనగా ఇద్దరు "పాడిపడసింగ్" టపక్కి పిల్లలు అన్నాడు. ఎక్కడ అన్నాను. నర్గుణం ఇంటి సంచి మాడల్స్ వీధిలో వస్తూంటగా, పొట్టలోనూ, ఇంకా రెండు మూడు చోట్ల మంచి దెబ్బలు తగిలాయి. తెల్లారే సరికి 'హుకీ' అంటూ వన్నాడు. ఇది విని నేను చాలా భయపడ్డాను. క్రిందికి తీసుకు వచ్చి దగ్గిర కొట్టువద్దకు వెళ్లి ఒక సిగరెట్టు ఇవ్వమని పుచ్చుకో వన్నాడు. ఆడప్పుమెయ్యలి వీధిలో రేడియో కంపెనికి తీసుకువెళ్లాడు. 'నువ్వు ఇల్లాచేశావే నీకు ఉరిశిక్ష పడదా' అన్నాను. "అతడు పాత నేరస్థుడు పోలీసులు గూడా ఏమీ చర్య తీసుకోరు. ఇదివరకు అతణ్ణొకసారి చంపినా చావలేదు." అని నాకు బదులు చెప్పాడు.

శినన్ న్యాయవాది ఆవిషయానికి ఆక్షేపణ తెలుపగా శిక్షనేరాన్ని తప్పించుకోవటానికి అతనెల్లా ప్రయత్నిస్తున్నదీ కోర్టువారికి తెలపటానికే ఈ ప్రస్తావన అని క్రౌన్ ప్రాసిక్యూటరు చెప్పాడు.

అతను చెప్పేదేమో పూర్తిగా చెప్పనిమ్మని కోర్టువారన్నారు.

తర్వాత సాక్షి ఇల్లా చెప్పాడు:— నేను ఇదివరకులాగే లెఖ్ఖం చెబుతాను. నేనూ కృష్ణణ్ణి గాదు. భాగవతర్, కృష్ణన్, శ్రీరాములు నాయుడు మున్నగువారు నాకు మద్దతుగా ఉన్నారు. వైస్రాయి హోటల్లో నా ఏమీ తేలేదు పోయి పనిచేస్తున్నారు. మచేమో సరవాలేదు. నే నిప్పుడే భాగవతర్‌ని చూసివస్తున్నాను అని నాకు ధైర్యం ఇచ్చాడు.

హత్యాసమయానికి పూర్వం జరిగి

వేలము నోటీసు

నర్సారావుపేట మున్సిపల్ సరిహద్దులో ఈ దిగువ నుదహరించిన స్థలములలో 1-4-1945 వ తేదీ మొదలు 31-3-46 వ తేదీ వరకు ఫీజు వసూలుచేసికొను హక్కును నర్సారావుపేట మున్సిపల్ ఆఫీసులో శ్రీ కమీషనరు గారి వలన 26-2-45 వ తేదీన వుదయము 9-30 గంటలకు మొదలు బహిరంగముగా వేలము వేయబడునని యిందుమూలముగా ప్రచురపరచడమైనది.

వేలము వివరములకు దీ 1-2-45 వ తేదీ గల గుంటూరుజిల్లా గెజెటును చూడుడు.

1. మున్సిపల్ కార్యాలయం.
2. ,, కూరగాయల మార్కెటు.
3. ,, బస్ స్టాండు.
4. ,, స్లాటరు హౌసు.
5. ,, గొర్రెలు, మేకలు వగైరా అమ్మే మార్కెటు.
6. మున్సిపల్ సరిహద్దులో పందిపెంపోసుచేసిన హక్కు.

కమీషనరు.

ఉచితము

1945 డయరీ క్యాలెండరు, మా మెట్రోన్యూగోల్డు ఆభరణములను వ్యాప్తిపరచుటకుగాను, 1945 సంవత్సరానకు డయరీ క్యాలెండరు ఉచితముగా నిచ్చుటకు నిశ్చయించినాము. నేడే ఆభరణములు కొనిపిల్చుకు డయరీ క్యాలెండర్లకు వ్రాయుడు.

Crystal Commercial Co.,
K. C. Amritsar.

సల్ ఫర్

టాయిలెట్ సబ్బు

లోషనీకృతమైన యీ టాయిలెట్ సబ్బును ప్రతిరోజు అందులో ముఖ్యంగా ఎండాకాలంలో వాడితుంటే ఒంటిమీది దెమటపొక్కులు, దురదలు, తదితర చర్మవ్యాధులు మటుమాయమగును.

BENGAL CHEMICAL
Calcutta : : Bombay
ఏజంట్లు: ఎస్. దేశాయిగౌండర్ అండ్ కో
41 బందరు వీధి, మదరాసు.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

(స్థాపితము : 1907.)

సదరు బెజవాడ బ్రాంచిధరఫున కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురము, చిత్తూరు మరియు విశాఖపట్టణముజిల్లాలలో ఆర్గనైజర్లుగాను, స్పెషల్ ఏజంట్లుగాను, జీతములేక ఓవర్‌రైడింగ్ కమీషనుపద్ధతిమీద పనిచేయువారు కావలయును. వివరములకు యీ దిగువ అడ్రసుకు వ్రాసి తెలుసుకొనుడు.

టి. వి. రాఘవయ్య,
సూపరింటెండెంట్ ఆఫ్ బ్రాంచెస్,
పోస్టుబాక్సు నెం. 150, మదరాసు.

1945 అద్భుతచిత్రంయొక్క ప్రారంభదినమునకు వేచియుండుడు

"సంజోగ్"

(హిందీ)

మీరు నవ్వితే ప్రపంచమంతా నవ్వుతుంది.

నటించినది:

వస్తి, చార్లీ, మెహతాబ్, ఉల్లాస్, తదితరులు.

మదరాసు వెల్లింగ్టన్

కపూర్ చంద్ రిలీజు.

కావలెను

మంచి షరతులమీద వాటాలను

అమ్ముటకు స్థానికముగా పలుకుబడివుండి అనుభవమున్న సేల్సు జెంటిలేటివులు కావలెను.

Chargola Valley Tea Estate Ltd.,
31, Ashutosh Mukherji Rd., Calcutta.

సవరణ

ఆంధ్ర దినపత్రిక 8-2-45 తేదీ, 8-వ పేజీ 7-వ కాలములో ప్రచురింపబడిన యేలూరు సబ్‌కోర్టు E. P. No. 28/1943 in O. S. 2/1940 తాలూకు నోటీసునందు నివర 5-వ అయిటములో "రిసర్వే నెం. 6/3 రాయితీపల్లం "యు. 1.63 ట్లు" అనినూడ చదువుకొనవలెను.

(సం.) వల్లూరి వెంకటసుబ్బారావు,
డిక్రీహోల్డరుతరపు వకీలు, ఏలూరు.

ప్రకటన

నిన్నటిరోజున బెజవాడ ఇంపీరియల్ బ్యాంకు పరిసరములలో నా తాలూకు A/57 2,44,746 నుంచి A/57 2,44,750 వరకు కరుపు నెంబర్లుగల అయిదు కోట్లు A/57 063331 నుంచి A/57 063336 వరకు కరుపు నెంబర్లుగల ఆరునోట్లు మొత్తం పదకొండువందల రూపాయిలనోట్లలో నేనే మార్చిన ఒకనోటు పోను మిగతా పదివందల రూపాయిలనోట్లున్నూ, పదిరూపాయిల నోటు ఒకటిన్నీ ఎవరికి ఒకఅణా పోస్టేజీ చీట్లున్నూ బెజవాడ ఇంపీరియల్ బ్యాంకి పరిసరాలలో పోయినవి. దొరికినవారు యిచ్చిన నూరురూపాయిలు బహుమతి యివ్వబడును.

గ్ నూతక్కి వెంకటసుబ్బయ్య,
బెజవాడతాలూకా, కానూరు.

నోటీసు

బెజవాడ సబ్‌కోర్టులో
O.S 76/34 E.P.128/43 E.A.296/44

వాది:—The Province of Madras represented by the Collector Kistna Chilakalapudi, Masulipatam.

ప్రతివాదులు:—చింతకాయల లక్ష్మయ్య వగయిరా.

ఈ నెంబరులోని 1 వ ప్రతివాది తాలూకా స్థిరాస్తిని జప్తుచేసి వేలము కరు తెచ్చుటకుగా E. P. 128/43 రు మీద 1 వ ప్రతివాదికి జారీకావలసిన వేలం నోటీసును E.A.296/44 గా పాట పర్మిషన్ పిటిషన్‌పైన నోటీసున్ను ఆంధ్రపత్రికలో ప్రచురణ చేయుటమూలముగా Substitutive Service కోర్టువారు ఆజ్ఞ వేస్తూ ది 16-3-1945 తేదీకి వాయిదా వేసినారు కనుక యీనంబరులోని E.P. 128/43 and E.A. 296/44 లలో 1 వ ప్రతివాది అయిన చింతకాయల లక్ష్మయ్యకుగల ఆక్షేపణలు వాయిదారోజున ఉదయం 11 గంటలకు సదరు హైకోర్టువారియెదుట హాజరై తెలియపర్చుకోవలసినది. లేనియెడల పరోక్షమందు వ మిలాచర్యలకు ఉత్తరువులు పొందబడునని యిందుమూలముగా ప్రచురపరచడమైనది.

(Sd.) P. APPA RAO,
Counsel for Decree Holder.

సీతారామశాస్త్రిగారి షష్టిపూర్తి

నూలు, తానుకలు విరాళాలు సమర్పింపబడెను

వినయాశ్రమం, ఫిబ్రవరి 19: వినయాశ్రమంలో సర్దార్ శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారి షష్టిపూర్తి మనోత్సవ సందర్భంలో శ్రీ శాస్త్రిగారికి పరిసర గ్రామవాసులు స్త్రీలు 865200 గజాల ఖద్దరు నూలును, 30431-10-0 విలువగల ధనములు రొఖ్కమును విరాళములుగా సమర్పించిరి. ద్రవ్యదాతలకును, నూలు యిచ్చినవారికి శ్రీ శాస్త్రిగారు తమ కృతజ్ఞతను తెలియజేసిరి. (స్వ. వి.)

దేశభక్తునికి సన్మానము

గుంటూరు తాలూకా తాడికొండ గ్రామంలో 16 వ తేదీ దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారికి శ్రీ భారతీ పుస్తకభాండాగారం, గ్రామరైతు, కళ్లపాయి కూలి, యువజన, బాలసంఘాల తరపున, గ్రామకమ్యూనిస్టు కమిటీతరపున గొప్ప సన్మానం జరిగింది. మహాభక్త ఆచార్య భిన్నాలిగారు అధ్యక్షత వహించారు. సన్మానపత్రం సమర్పిస్తూ వుపన్యాసకులు దేశభక్తుడు ఆంధ్రజాతికి చేసిన అమూల్యసేవను గుర్తించి వుద్గ్రడించారు. దేశభక్తుడు సన్మానాన్ని స్వీకరిస్తూ వివిధ ప్రజా సంఘాలవారు కరువు మొదలైన సమస్యలను పరిష్కారంచేయుటకు ప్రజలకు చేసినసేవ ప్రశంసనీయమైనదనియు, ఇక ముందు కూడా ముఖ్యంగా ఐక్యతను దృష్టిలో పెట్టుకొని దొంగ మార్కెట్టును అరికట్టమని వుద్బోధించారు. తిరుగరి దేశభక్తునకు పువ్వులూ తాంబూలాలూ తోటి, ఖద్దరు వస్త్రాలు, ప్రజల జయజయ ధ్వానాలతో సమ్మానించటం జరిగింది.

చిలకమర్తివారికి సన్మానం

మహాకవి, కళాప్రపూర్ణ శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంగారిని ఫిబ్రవరి 22 తేదీ సాయంత్రం అయిదు గంటలకు గుంటూరు ఆంధ్రక్రైస్తవకళాశాల-ఎస్. ఎల్. పి. హాలులో దేశభక్త బెజవాడ గోపన్నయ్యగారి అధ్యక్షతన సన్మానింతురు. ప్రజాసాహిత్య సంస్థలు సన్మానపత్రములు సమర్పించినాక శ్రీ శంకరశాస్త్రి, తుమ్మల వేంకట్రామయ్య మున్నగువారు ఉపన్యసిస్తారు.

రాయలసీమ ప్రథమ హిందీ ప్రచారక సభ

కడప, ఫిబ్రవరి 18: ఫిబ్రవరి 25 వ తేదీన కడపజిల్లా రాజంపేటలో శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారి అధ్యక్షతన రాయలసీమ ప్రథమ హిందీ ప్రచారక సమ్మేళన జరుగుతుంది.

కృష్ణాయువజన కాంగ్రెస్

కృష్ణాజిల్లా యువజన కాంగ్రెసు మహాసభ మార్చి మూడవ వారంలో గుడివాడ తాలూకా జమీదింటపుర్రగ్రామంలో జరుగుతుంది. ఆహ్వాన సంఘం ఏర్పాటు చేయబడింది.

పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెసు

పశ్చిమ గోదావరిజిల్లా యువజన కాంగ్రెసు మహాసభ మార్చి 10, 11 తేదీలు దువ్వపూర్ తాలూకా అచంటలో జరుపుటకు నిర్ణయం జరిగింది. తమ్మిన వెంకటనారాయణగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

జిల్లా రైతు కాంగ్రెస్ మహాసభ

పశ్చిమ గోదావరి రైతు కాంగ్రెసు సభకూడా అచంటలో జరుపుటకు నిర్ణయింపబడి ఆహ్వానసంఘం ఏర్పాటుచేశారు. ఈ క్రిందివారితో ఒక కమిటీగా ఏర్పాటైంది. (1) నెక్కంటి దొరయ్యగారు, (అధ్యక్షులు.) (2) శేకంటి సత్తయ్యగారు (కార్యదర్శి) (3) ఆచంట సత్యనారాయణగారు, సహాయకార్యదర్శి.

రాయలసీమ సహకార మహాసభ

రాజంపేట, ఫిబ్రవరి 14: రాయలసీమ సహకార మహాసభ ఇక్కడ ఫిబ్రవరి 25, 26 తేదీలలో జరుగును. కర్నూలు జిల్లాబోర్డు అధ్యక్షులు బి. పి. శేషారెడ్డిగారు సభ ఉపక్రమిస్తారు. ఆంధ్రదేశ కో-ఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు పి. కేశవరావుగారు సభాధ్యక్షులుగ నుండురు.

భీమవరంకాంగ్రెస్ సమితి

భీమవరం, ఫిబ్రవరి 13: తాలూకా కాంగ్రెస్ సమితిగారు సహకేశమై 1942 ఆగస్టు 17 న జరిగిన సంఘటనలలో మరణించిన పేర్నీ నారాయణరాజు, గొట్టుముక్కల రామరాజు, ఒక పోలీసుకాన్‌స్టేబుల్, సాగి సుబ్బరాజుగార్లను స్మరించినారు.

రాష్ట్రకాంగ్రెసు ఎసెంబ్లీ అభ్యర్థి పారం కమ్యూనిస్టులను సమితివారు తొలగించినారు. కీ. శే. త్రిదండి నారాయణరాజుగారి స్మారకనిధి పంటనే సమకూర్చవలసినదని తీర్మానించినారు. తాలూకాలో నిర్మాణ కార్యక్రమ నిర్వహణకోసం ధనము పోగుచేయ నొకసంఘము నియమించారు.

కర్నూలు జిల్లాలో కలరా

శ్రీశైల యాత్రికుల ద్వారా వ్యాధి వ్యాప్తి

కర్నూలు, ఫిబ్రవరి 18: పెద్దచెరువు, ఆత్మకూరు, నంద్యాల, ప్రొద్దుటూరు, పట్నాలలో కలరా వ్యాధి వ్యాపించుచున్నది. మహాశివరాత్రికి శ్రీ శైలేశుని, మహానందీశ్వరుని దర్శించుకొని తిరిగి వచ్చుచున్న యాత్రికులద్వారా ఈ ప్రాంతములనీ వ్యాధి వ్యాపించుచున్నది. శ్రీశైలనగరం క్రింపనున్న పెద్దచెర్వు గ్రామమందలి చెర్వులో కలరా జీవులు బయలుదేరినవట ఈ గ్రామములలో చెంచులూ, సుగాలీలు నివసించుచున్నారు. ఇక్కడ 17 గురికి కలరా తగిలి 9 గురు మరణించారు. ఈ ప్రాంతము నీ జనులు వదిలిపోయినారు.

ఆత్మకూరులో 18 గురికి కలరా తగిలినదనీ ముగ్గురు మరణించారనీ వార్తలు వచ్చినవి. ఈ ప్రాంతములు 17 గ్రామములలో ఈ వ్యాధి వ్యాపించినది.

నంద్యాలలో 18 గురికి తగిలి 10 మంది మరణించారు. వ్యాధి తీవ్రరూపమునకు ఉన్నది. ప్రొద్దుటూరులో మూడు మరణములు తటస్థించినవని తెలుస్తోంది. జిల్లా ఆరోగ్య శాఖాధికారి ఈ ప్రాంతములు జాబితిచ్చి కలరా ఉన్న ప్రాంతములలో తగుచర్య గైకొనవలసుచున్నదని చెప్పినాడు.

కర్నూలుపట్నంలో కలరా

కర్నూలు పట్నంలో ఇంతవరకూ 21 మందికి కలరా వచ్చింది. వీరందరూ యాత్రికులేనట. వీరిని అంటురోగుల ఆస్పత్రిలో చేర్చారు. అందులో ముగ్గురు చనిపోయారు.

మున్సిపల్ హెల్త్‌ఆఫీసరు ఉత్తర్వులపై పేటలోని మేకవారి సత్రాన్ని మూశారు. కలరాటీకాలు వేస్తున్నారు. నంద్యాలనుంచి కర్నూలుకు ఆత్మకూరు వచ్చే యాత్రికులను అధికారులు తనిఖీ చేస్తున్నారు.

నిడుబ్రోలు, ఫిబ్రవరి 16: చదరంలో కలరా వ్యాధివల్ల యిద్దరు మరణించినట్లు తెలియుచున్నది.

చిత్తూరు జిల్లాలో ప్లేగు

ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టరు అభిప్రాయము

మదనపల్లి, ఫిబ్రవరి 16: చిత్తూరుజిల్లాలో ప్లేగు, మలేరియా ప్రబలియున్నట్లు పరిశీలించి నేడు యిచటికివచ్చిన మద్రాసు ఆరోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు రావు సాహెబ్ డా॥ డబ్ల్యు. వి. పెరూమాళ్ గారిని "ఆంధ్రపత్రిక" విలేఖరి సంప్రదించగ యిట్లు చెప్పినారు.

మదనపల్లెలో ప్లేగు పాతుకుని ఉండలేదు. ప్లేగు ప్రదేశాలనుండి వచ్చిన బదిలీ మాత్రం ప్లేగువ్యాధిచే మరణించినదని నిర్ణయమైనది. ఒకకుటుంబంలోని నాలుగు రావులు పరీక్షించి ప్లేగు అని నిర్ణయించినారు. అయినా ఎలుకలుపడడంలేదు వ్యాధివ్యాపించలేదు కనుక భయపడవలసిన పనిలేదు. ఆరోగ్యశాఖవారి ప్లేగు నిరోధక విధానాల మూలమున వ్యాధీశ్వరులలో అంగీకరించగలదని గట్టిగ చెప్పగలను. మరణించినవారు అనవసరముగ భయపడవలసిన పనిలేదు.

"జిల్లాలో కుప్పం గ్రామంలోమాత్రం ప్లేగు కొంతతీవ్రరూపం దాల్చింది అనుచున్నను. మదనపల్లి తాలూకాలో టి, చగము, బూర్లపల్లి గ్రామాలలోకూడా వ్యాప్తిగాంచే సూచనలు కనబడుతున్నా మలేరియా మాత్రం అణగిపోతూ వుంది." అని చెప్పినారు.

చిత్తూరు జిల్లాకలెక్టరుగారి ఉత్తర్వు ప్రకారం మదనపల్లిలో ప్లేగురోగులేనిచోటులు అనులుజరుగునని పంచాయతీబోర్డు ఎక్జిక్యూటివు ఆఫీసరు శ్రీ జె. బాలయ్యగారు కరపత్రాలమూలకంగ ప్రజలకు తెలియజేస్తున్నారు. మదనపల్లిలో యీవారకు సుమారుఅయిదు వేలమందికి ఇంజక్షన్ చేసినారు.

ఉత్తరవిశాఖ కరువునిధి

తణుకు, ఫిబ్రవరి 15: శివరాత్రి తీర్థములో తణుకు యువజన సంఘంవారు 35-1-0 వసూలు చేసి విజయనగరం పీపుల్స్ రిలీఫ్ కమిటీకి పంపినారు

రైతుసంఘ సభ్యత్వం

ఏలూరు, ఫిబ్రవరి 15: ఈపాలుకు జిల్లా రైతుసంఘంలో 18274 మంది సభ్యులుగా చేరినారు. 18 తేదీన జిల్లా రైతుసంఘముల ఎన్నికలు జరుగును. 24 తేదీన జిల్లా సంఘ సాధారణ సమావేశం పెంటపాడులో జరుగును.

చీరాల

మహమ్మదాబాదు మిల్లు ఏజంటు సుప్రసిద్ధ వైద్యప్రముఖులకు శ్రీయుత నూకల రాఘవులు క్రిస్టిగారి ద్వితీయ కుమారుడు చి॥ జగద్దళరావుకును శ్రీయుత గుర్లంకా నాగభూషణం క్రిస్టిగారి తృతీయ పుత్రిక బి॥ పా॥ శేషారత్నం మునకును 16 వ తేదీ రాత్రి వైభవముగా వివాహము జరిగినది.

ఆంధ్ర న్యాయశాస్త్ర కళాశాల

బందరు పౌరుల విజ్ఞప్తి

బందరు, ఫిబ్రవరి 16: ఆంధ్రప్రభుత్వ విద్యాలయమువారు వారి యాజమాన్యమున జాలై మాసములో న్యాయశాస్త్ర కళాశాల బందరులో ఏర్పాటుచేయవలసని విశ్వవిద్యాలయమువారిని కోరుటకు బందరు పౌరుల సమావేశ నిన్న సాయంకాలము స్థానిక పురమందిరంలో జరిగెను. జిల్లాబోర్డు అధ్యక్షులు ఖాన్ బహదూర్ యం. హబీబుల్లాసాహెబుగారు అధ్యక్షత వహించగా ప్రథమమున మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ కె. వి. రమణయ్య నాయుడుగారు న్యాయశాస్త్ర కళాశాల ఏర్పాటుకు స్థలనిర్ణయమునకు ఎట్టిషరతులు విశ్వవిద్యాలయమువారు విధించినదీయు తెల్పి అట్టి షరతులన్నిటిని నెరవేర్చుటకు ఏర్పాట్లు బందరులో జరుగగలధనియు, బందరు మునిసిపాలిటీవారు, కృష్ణాజిల్లా బోర్డువారును తగినంత ధనసహాయము చేయనుద్యుక్తులై యున్నారనియు ప్రకటించినారు.

బందరు మిగతా పట్టణములకన్న ఆరోగ్య వాతావరణమునకే గాక, నాతావరణమునకు కితోడ్పడునియు, విద్యాభివృద్ధికి ఆటంకములు కలుగు ఒడుదుడుకులు లేనదనియు, విశ్వవిద్యాలయమువారు కోరునటులా కాలేజీకి, హాస్టలుకు, నిబ్బందికి తగిన వసతిగృహములు స్వప్నఅద్దెలతో కొనుకొననియు, అట్టివి పౌరులు ఏర్పాటు చేయనుద్యుక్తులై యున్నారనియు తెల్పుచూ విశ్వవిద్యాలయ అధికారులను లా కాలేజి స్థలనిర్ణయము బందరులో ఏర్పాటు చేయవలెనని కోరుతూ సభవారు తీర్మానించినారు. ఈ విషయములు మొదలగువానిని వైస్ ఛాన్సలరుగారికి తెలిపి బందరు అనుకూలతగురించి వక్కాణించుటకు ఖాన్ బహదూర్ యం. హుమాయూన్ సాహెబుగారు శ్రీయుతులు కె. పి. మల్లికార్జునరావు కె. వి. రమణయ్యనాయుడు కాజ శివరామ కృష్ణారావు (హిందూకాలేజి వైస్‌ప్రిన్సిపాల్) గార్లనుంచి ఒక కమిటీగ సభవారు ఏర్పాటు చేసినారు.

కీ॥ శే॥ వెంపటి నరసింహం పంతులుగారు

బందరు న్యాయవాదుల సంఘ సభ్యుడును, స్థానిక హిందూ కాలేజి హైస్కూలు మేనేజింగు కమిటీ సభ్యుడు అయిన శ్రీ వెంపటి నరసింహం పంతులుగారు బుధవారం ఉదయం 7½ గంటలకు గుంటూరులో నుండి జబ్బుచేసిన అకస్మాత్తుగా మరణించిరి. శవమును బుధవారం సాయంత్రము గుంటూరునుండి బందరుకు తెచ్చి నిన్నటిరోజు దహనసంస్కారము చేసినారు. హిందూ కాలేజీ, హైస్కూలు బ్రాంచీ బుధవారం మూసివేసినారు.

రాజమండ్రి పట్టణ యువజన కాంగ్రెస్

రాజమండ్రి, ఫిబ్రవరి 18: నుంగళ వారపు పేట రామమందిరములో ఫిబ్రవరి 15 వ తేదిని, పట్టణ యువజన కాంగ్రెసు సంఘసభ డాక్టరు ఏ. బి. వాణీశ్వరరావుగారి అధ్యక్షతక్రింద జరిగెను. శ్రీ శ్రీశ్వాకి లింగరాజుగారు నిర్మాణ కార్యక్రమమును గురించియు, శ్రీ కె. యస్. భాస్కరరావుగారు యువజన కాంగ్రెసునుగురించియు మాట్లాడిరి.

పట్టణ యువజనసంఘ కాంగ్రెసుకు శ్రీ మైలవరపు వేంకటశాస్త్రిగారిని అధ్యక్షులుగను, శ్రీ రాయప్రోలు కృష్ణారావుగారిని కార్యదర్శిగను, శ్రీకొల్లి వీరవెంకన్నగారిని సహాయ కార్యదర్శిగను సభవారు ఎన్నుకొనిరి.

స్థానిక నగర్మెంటు గర్లుస్ హైస్కూలు పేరెంట్సుడే ఫిబ్రవరి 17 వ తేదీని జిల్లాజడ్జి శ్రీ పి. సి. సుందరం అయ్యంగారి అధ్యక్షత క్రింద జయప్రదముగా జరిగెను.

ఫిబ్రవరి 17 వ తేదీన రావుబహద్దరు అవసరాల రామారావుగారి అధ్యక్షత క్రింద జరిగిన బాలు ఎసోసియేషనువారి సభలో బాలు ఎసోసియేషన్ గోల్డెన్ జూబిలీ ఉత్సవమును 1945 అక్టోబరులో జరుపుటకు తీర్మానించిరి. ఎసోసియేషనుకు రావుబహద్దరు అవసరాల రామారావుగారిని అధ్యక్షులుగను, శ్రీ మల్లిడి అన్నారెడ్డిగారిని కార్యదర్శిగను యెన్నుకొనిరి. (స్వ. వి.)

పాలరోల్లు

శివరాత్రి మొదలు అయిదురోజుల వరకు పాలకొల్లులో శ్రీ నిరాటా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి పూజామహోత్సవములు అతి వైభవముగా జరిగినవి. చాలామంది ప్రముఖులు హరికథలు చెప్పారు.

వివాహ మహోత్సవం

అనకాపల్లి వర్తక సంఘాధ్యక్షులు శ్రీ ఉప్పల శ్రీరామమూర్తిగారి ప్రథమ పుత్రుడు చి॥ వెంకట సూర్య నూకరాజుకు వర్తక ప్రముఖులు శ్రీ గ్రంథి నీలయ్యగారి కృష్ణమూర్తిగారి పుత్రిక చి॥ సౌ॥ కమలా వతికి తే 7-2-45 న వివాహము జరిగినది.

మద్రాస్ అండ్ సదరన్ మరాటా రైల్వే

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే తాలూకు దిగువ దగింపెడ్డుల వద్ద 1-4-1945 మొదలు 31-3-1946 వరకు ఒక సంవత్సరము బొగ్గుపని చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

పనిచేయవలసిన బొగ్గు మొత్తములు సుమారుగా 10,600 టన్నుల నుండి 84,000 టన్నుల వరకు వుండును.

మేడు	యిన్‌చార్జిగా వున్న ఆఫీసరు
రాజమండ్రి కంబైండు: బెజవాడ, బిట్రగుంట (128/7 మైలు వద్ద స్టీం పంపు)	డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, బెజవాడ. (పవర్)
కంబైండు: తండియాంపేట మార్షలింగయార్డు, బేసిన్ బ్రిడ్జి, రాయపురం స్టీం పంపు, అర్కోణం, జాలార్‌పేట, నత్తి 258/17 మైలువద్ద స్టీంపంపు, చెంగుపూరు కంటోన్‌మెంటు	డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, రాయపురం.
కంబైండు: దోనకొండ, 418 మైలువద్ద స్టీం పంపు	
కంబైండు: పాకాల, ధర్మవరం, గుంతకల్ 270 బి. జి. మైలువద్ద స్టీం పంపు, 239/8-9 ఎగ. జి. మైలువద్ద (నంబర్లు) స్టీం పంపు.	డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, గుంతకల్.
గూడూరు (ట్రాన్‌షిప్‌మెంటు)	చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, పార్కు టౌన్, మదరాసు.

3. లోగడ అనుభవము అవసరము.

4. సెట్టు 1-కి రు 3/0 వంతున యన్‌చార్జీగా వున్న ఆఫీసరువద్ద చెల్లించి, ఫారములు తీసికోవచ్చును. యీ సొమ్ము వాపసు యివ్వబడదు.

5. టెండర్లు 12-3-1945 తేదీ మ॥ 12 గంటలకు చాటకుండా దాఖలుచేయవలెను.

6. బిల్లుల మొత్తము రు 10/-లు అంతకు యెక్కువ అయినట్లయితే, క్రొన్న చేసిన చెక్కుల ద్వారా యివ్వబడును. రు 10/-లకు తక్కువ మొత్తములు పోస్టల్ మనియార్డర్ల ద్వారా పంపబడును. కంట్రాక్టరు ప్రతినెలా 3-వ తేదీకి మించకుండా బిల్లులు దాఖలు చేసిన యెడల బిల్లు మొత్తము ఆ నెల 20-వ తేదీలోపుగా డిస్ట్రిక్టు ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు (పవర్) గారిచే చెల్లింపబడును.

మదరాసు,
16-2-1945.

E. L. ROBERTS,
చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు.

ఈ యువకుడెవరు?

ఇతడు సాధారణ యువకుడుగా కనిపిస్తాడు. అవును, అతడంతే. కాని, అతనికి దూరదృష్టివుంది. అతను తన ఇంటర్-సైన్స్ సర్టిఫికేటును జేరపుచ్చుకున్నాడు.—ఇది, అతని సౌభాగ్యానికి, విజయానికి, భావిభాగ్యానికి పట్టుకొమ్మ. అతని భవిష్యత్తు నిర్ణయమయింది—అతనికి విద్యవుంది, త్వరలో శిక్షణపొందుతాడు. ఇండియన్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఎంజినీర్లలో అతను ఆర్మమెంటు ఆర్టిఫైసర్ కాబోతున్నాడు.

వి. ఇ. ఎమ్. ఇ. లో ఆర్మమెంటు ఆర్టిఫైసర్ వుద్యోగాలు ఇంకా కాళీ వున్నాయి. ఇంతకుముందు అనుభవం లేనప్పటికీ టెక్నికల్ డిగ్రీలుగాని, ఇంటర్-సైన్స్ డిగ్రీలుగాని వున్న యువకులు ఇందులో చేరి, ప్రత్యేకశిక్షణగల ఉపాధ్యాయులదగ్గర నైపుణ్యంగల వృత్తిని నేర్చుకోవచ్చు. మెట్రిక్యులేషను ప్యాసయి, ఎంజినీరింగు అనురవంవున్న బాలురుకూడా చేరవచ్చు. శిక్షణకాలంలో అన్ని అవసరాలను ఉచితంగా యిచ్చి, నెలకు రూ. 70 లు జీతం యిస్తారు. శిక్షణ అనంతరము ఆర్టిఫైసరులకు ఆర్మమెంటు ఆర్టిఫైసర్ గ్రేడ్ III వుద్యోగం నెలకు రూ 140-5-180 లు జీతంతో యివ్వబడుతుంది. ఆయా డిపార్టుమెంటు పరీక్షలు ప్యాసయినవారికి ఆర్మమెంటు ఆర్టిఫైసర్ I వుద్యోగం నెలకు రూ. 235 10-265 లు జీతంతో యివ్వబడుతుంది. అందుకు తగిన విద్యవున్న ఏ యువకునికయినప్పటికీ ఇటువంటి మంచి జీతాలమీద ఉత్తమశిక్షణ, సౌభాగ్యం పొందే అవకాశం వుంది.

ఆర్మమెంటు ఆర్టిఫైసర్‌ల తరహాలు: ఆర్మమెంటు ఆర్టిఫైసర్‌లు I. II. III గ్రేడులుగా విభజించబడ్డారు. హోదాలో యిని సర్జెంటు మేజర్, క్వార్టర్ మాస్టర్ సర్జెంటు, రాయల్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఎంజినీర్స్ స్టాఫ్ సర్జెంటు హోదాలతో సమానమైనవి.

యుద్ధానంతరపు భవిష్యత్తుగురించికూడా ఆలోచించు!

సివిల్ పరిశ్రమల విషయంలోకూడా భారతదేశం త్వరితగతిని అభివృద్ధి అవుతున్నది. పరిస్థితులు శాంతపడినతరువాత సివిల్ ఉద్యోగాలకు శిక్షణపొందిన నేర్పరులు అవసరం అనేది స్పష్టం. వి. ఇ. ఎం. ఇ. ఆర్మమెంటు ఆర్టిఫైసర్లుగాయుండే శిక్షణ. అనుభవం. సివిల్‌పరిశ్రమలలో మంచిజీతాలుగల ఉద్యోగాలు సంపాదించడానికి తగినట్టు చేస్తాయి.

ఇంటర్‌యిన్స్ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజనీర్లు

వి. ఇ. ఎమ్. ఇ. లో ఆర్మమెంటు ఆర్టిఫైసరులుగా చేరడం గురించి మీకు సమీపంలోవున్న రిక్రూటింగు ఆఫీసులో మిగతా వివరాలు తెలుసుకోండి.

TG AAA 1137

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 20

వేరుసెనగ : (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడింగులు) క్రొత్తరకం మెషీన్‌పప్పు డిలా అపీసువెల 64-8-0 65 0-0 వేరు సెనగ మూవ (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి టెక్కుంకరం 165-0-0 ఎక్సు పెల్లర్ (పేల్సు టాక్సు లేనవి) 172-0-0 పెంకాయ మూకి 38 పౌనుగల దబ్బ 1-కి 21-6-9 కొబ్బరి కాయలు (పిలోనురకం) 1100-కి 130-0-0 15 1-0-0 : రెండోరకం కొరవాచేరి 95-0-0, 105-0-0 : ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుబరువుగలది 200-0-0. వత్తిగర : కాప్పాడు 52-6-9 53-1 0.

బంగారు, వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసు 1-కి (పిల్లరధర) 49-3-0 పెట్లా బంగారు తులం 72 12-0 పీసువెండి తులము 100-కి (రెడి) 127 8-0 తులం వెండి 1-కి 1-5 0. పేల్సుటాక్సు ప్రత్యేకం.

లండన్ వెండి మార్కెటు

లండన్, ఫిబ్రవరి 19:

వెండి వ్యాపారం మందగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	25¼	25⅛
వాయిదా	25½	25½

బంగారు

మున్నిత మైన బంగారు కడ్డీలు దొన్ను 1-కి

హాజరు	పౌ. 8 8-0	పా. 8-8-0

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, ఫిబ్రవరి 19:

వేరుసెనగలు కొకొమాండర్ పప్పు – ఇండియా తూర్పుకోస్తా నవరు టన్ను 1-కి నామమాత్రం

	నిన్నటిధర	నేటి ధర
	పా. 31-0-0	పా. 31-0-0

డిలో పశ్చిమకోస్తా నవరు టన్ను 1-కి నామమాత్రం

	పా. 31-0-0	పా. 31-0-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 19

న్యూయార్కు దూది : మార్చి 22.13 / 22.13 మే 22.04 / 22.05 జూలై 21.73 / 21.73 అక్టోబరు 21.21 / 21.22 డిసెంబరు 21.15 / 21.15 జనవరి 21.09 / 21.09 మార్చి 21.01 / 21.01 మే 20.91 / 20.91 జూలై — —

మిడ్లింగ్ హాజరు	22.39
మార్చి (గరిష్టధర)	22.14
(కనిష్టధర)	22.05

జూలై వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.64
నేడ ముగింపు వెం	21.73

హిందూస్తాన్ స్కౌట్ అసోసియేషను

చెన్నపురి, ఫిబ్రవరి 19: చెన్నరాష్ట్ర హిందూస్థాన్ స్కౌట్ అసోసియేషను కార్యవర్గ సమావేశం శ్రీ పార్థసారథిగారి అధ్యక్షతను నిన్న మైలాపూరులో జరిగింది. ఉపాధ్యక్షుడు శ్రీ మల్లిపూడి పల్లంరాజుగారు సూడా హాజరైనారు.

ఆ స్కౌట్ మాస్టర్లనుండి ప్రతి జిల్లాకు ఒక ఆర్గనైజరుగా నియమించి, కన్జర్వేటివ్ నిధినుంచి వారి జీతాన్ని ఇప్పించవలసిందిగా తీర్మానించారు. పదేండ్లు వంద చొప్పున గాక, 5 ఏండ్లు సాలీనా రూ. 100 ఇవ్వదలచిన వారినే యాజీవ సభ్యులుగా స్వీకరించ నివ్వవలసిందని నిబంధనను మార్చవలెయ్యవలసిందిగ ఏప్రిలులో జరుగనున్న సామాన్యసభ్య సమావేశం వారికి సిఫార్సుచేశారు. ఈ విధంగా సంఘంలో యెక్కువ సభ్యులను చేర్చటానికి సంఘపు ఆర్థికస్థితిని చక్కదిద్దటానికి సంకల్పించారు.

భారతీయ కార్మికసమాఖ్య

భారతీయ కార్మికసమాఖ్య (ఫెడరేషను)యొక్క దక్షిణశాఖ మదరాసులో 18 వ తేదీ ఏర్పడెను. ఈ దినవ కార్యవర్గ మెన్నుకొనబడెను. అధ్యక్షులు శ్రీ. కృష్ణమూర్తి, ఉ. అధ్యక్షులు ఎం వి. శాస్త్రి, కార్యదర్శి పి కె వాయరు గార్లు సహాయ కార్యదర్శి పి కె వాయరు గార్లు వి. వి. కొన్నరుగారు సభలో ఉపన్యసించిరి.

సర్ జఫ్రు ల్లాకు గుమ్మెడివలవారి కబురు

చెన్నపురి, ఫిబ్రవరి 19: ఆంధ్ర స్వరాజ్యపార్టీ అధ్యక్షులగు శ్రీ గుమ్మిడి దళ సుబ్బారావుగారు సర్ జఫరుల్లాఖాన్ గారికి లండన్ కేబిల్ గ్రామ్ పంపిస్తూ ప్రస్తుత మర్మట జరుగుచున్న కామన్ వెల్తు కాన్ఫరెన్సు ఎదుట ఈ యుద్ధమందు భారతీయు లొనర్చుచున్న త్యాగములను పురస్కరించుగాని భావిభారత రాజ్యాంగమున బర్మా, సింగపూర్, సింహళము, ఏడెన్, అండమాన్సు, పుదుచ్చేరి ప్రాంతములను జేర్చుటకు యత్నింపవలెనని కోరిరి

హోల్కార్ జట్టు మద్రాసును ఓడించెను

10 వికెట్లతో విజయం

మదరాసు, ఫిబ్రవరి 20 : మదరాసు హోల్కార్ జట్టు మధ్య జరిగిన రంజీ ట్రోఫీ సెమిఫైనలులో నిన్న సాయంత్రం హోల్కార్ జట్టు మదరాసు జట్టును 10 వికెట్లతో ఓడించి విజయము గాంచెను.

మదరాసు జట్టు 1 వ ఇన్నింగులో 254, రెండవ ఇన్నింగులో 158 పరుగులు చేసెను. (రిచర్డసన్ 44 జాన్‌స్టన్ 38, రామ్సింగు 27, యం. జే. గోపాలన్ 23) సర్వత్రే అద్భుతంగా బౌలుచేస్తూ 60 పరుగులకు 7 గురిని అవుటుచేశారు.

హోల్కార్ జట్టువారు 1 వ ఇన్నింగులో 403 రెండవ ఇన్నింగులో ఎవరూ అవుటుగాక 11 పరుగులు గాంచినారు.

సి. కే. నాయుడుకు సన్మానం

మదరాసు, ఫిబ్రవరి 20. ప్రపంచ విఖ్యాతి గాంచిన క్రికెటుయోధుడు లెఫ్టినెంటు సి. కే. నాయుడుగారిని, హోల్కార్ జట్టు యోధులను గౌరవించుటకు నన్నసామర్థ్యం ఉడ్ లాండ్సులో ఆంధ్ర విద్యార్థి విజ్ఞానసమితి గారు విందు జరిపారు.

విందు జరుగుటకు మిస్ సీతాగారు ప్రార్థనగీతం పాడారు శ్రీ వి గోవిందరాజాచారిగారు అధ్యక్షతవహించగా ప్రధాన అతిథి సి. కే. నాయుడుగారికి వారి బృందానికి స్వాగతమొసగి, ఆంధ్రుడైన శ్రీ నాయుడుగారు క్రికెటురంగంలో ప్రపంచ ఖ్యాతి వహించినందుకు ఆంధ్రులు గర్విస్తున్నట్లు చెప్పారు.

కలనల్ నాయుడుగారు ప్రత్యుత్తర మిస్తూ సమితివారు యితర మహాజనులు తన్ను తగజట్టువారని యీ రీతిగా గౌరవించినందుకు కృతజ్ఞతను దెలిపి క్రికెటుకు జాతిమత విభేదాలు లేవనీ అయ్యది అంతర్జాతీయ క్రీడయనీ అన్నారు. ఆంధ్రులకు క్రికెటు ఆట త్వరలోనే అలవడుగనీ ఆంధ్ర యువకులు క్రికెటును శ్రద్ధతో నేర్చుకోవాలనీ ఉద్బోధించారు.

ఆంధ్ర తేజాన్ని ఖండాంతరాలలో వ్యాపింప జేసినందుకు కలనలు నాయుడుగారికి శ్రీ పి. రాధాకృష్ణన్, టి లక్ష్మయ్యగార్లు అభినందిస్తూ మాట్లాడినమీదట శ్రీ గోపాలశాస్త్రిగారి వందనాన్వాదంతో సభ ముగిసింది.

గోఖలే జీవిత విధానం

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు ఉపన్యశిస్తు మూర్ఛపోవుట

మదరాసు, ఫిబ్రవరి 20 : గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు నిన్న సాయంకాలము గోఖలే 80 వ వార్షికోత్సవం పురస్కరించుకొని గోఖలేగారి జీవిత విశేషాల గూర్చి ఉపన్యసించుచు, అలసి పోయి, మూర్ఛపోయిరి. సభ సర్వెంట్సు ఆఫ్ ఇండియా సంఘ సభయందు జరిగెను. సూర్యనారాయణరావుగారి భార్య, అధ్యక్షతి వహించిన చంద్రశేఖరయ్యరు మున్నగువారు ప్రథమ చికిత్సచేసి, ఒక డాక్టరుని పిలిచినానక, 10 నిముసాలకు శాస్త్రిగారికి తెలివికల్గెను. సభ ముగించబడెను.

సభకు సి. రాజగోపాలాచారిగారు, సర్ వేపా రామేశం మున్నగు వారు వచ్చియుండిరి. అధ్యక్షత వహించిన చంద్రశేఖరయ్యరుగారు గోఖలే గొప్ప మేధావంతుడనియు, కర్జను ప్రభువు, సర్ విల్సనుగార్ల మెప్పును బడసెననియు, పెద్దల గౌరవించే స్వభావంగల వాడనియు చెప్పిరి.

గౌ॥ శ్రీనివాసశాస్త్రిగారు మాట్లాడుచు జీవితచరిత్రలు వ్రాయువారు సాధారణంగా గొప్పతనం లోపాలు పేర్కొంటారేగాని, వ్యక్తియొక్క సాధారణ విషయములు అలవాటుల గూర్చి చెప్పరనియు, తానవి చెప్పదల చితననియు నుడివిరి. గోఖలేగారు డయబిటీసు ఉన్నప్పటికి డక్కనులో ప్రసిద్ధ మిరాయి యను శ్రీకాంటీలు ఎక్కువగ తినేవారు. ఈ శ్రీకాంటీ తినడం కోసమే సామ్రాజ్యాన్ని గోల్పోయిన ఆఖరు పేష్వా తప్పు క్షమించదగ్గదే యని గోఖలే కిచనరు ప్రభువుతో అనెను.

తన యింట వరండాలో కర్రపలకల చాటున మామూలు దుస్తులతో పిలక వేల వేసుకొని మిత్రులతో బాతాకానీ చేస్తు వుండే గోఖలే, తనను చూడడానికి ఎవరేనా క్రొత్తవారు వచ్చారనే సరికి, లోనికిపోయి మామూలు ఎర్రపాగా, కోటు, ఖండువా మున్నగు (మీరు బొమ్మల్లో చూచే) ముస్తాబు చేసుకొని హాలులో దర్శన మిచ్చేవాడు. ఒక మిత్రుడు ఆయనకు తెలియకుండా దివ్యజ్ఞాన సమాజానికి చందాగట్టి గోఖలేను సభ్యులుగా చేర్చెను. కాని తానెన్నడు తిరుగుపోకలు సంఘ సభ్యుడను కానని ఆప్రస్తి వచ్చినపుడు అందరితో చెప్పమని శాస్త్రిగారిని గోఖలే కోరియుండెనని చెప్పి శాస్త్రిగారు రిట్లనిరి:

"చాల మంది గోఖలే తన తరువాత నాయకునిగా నన్ను నియమించి పోయెనని, సి. ఎఫ్. ఆండ్రూసు తెలిపిన మాట నమ్ముచుందురు. కాని అది నిజం కాదు అట్లనుకొనుటకు కారణం యు న్నది. అదిసర్ పి. సి. రాయి గారు తన స్వీయ చరిత్రలో వ్రాసెను. నన్ను రాయిగారికి పరిచయం చేస్తూ పేద ఉపాధ్యాయుడనని చెప్పి, రాయి దెవులో నా తరువాత సాహాయి అధ్యక్షుడనను, అని గోఖలే అనెనట."

అని చెప్పి శాస్త్రిగారు మూర్ఛపోయిరి.

శ్రీ కొండవీటి వెంకటకవికి సన్మానము

ప్రముఖుల ప్రసంగాలు

గుంటూరు, ఫిబ్రవరి 18 : ఉభయ భాషా ప్రవీణ శ్రీ కొండవీటి వెంకటకవి గారిచే రచింపబడిన "కర్షకా" అను శతకమును శ్రీ ఘంటా శేషయ్య చౌదరిగారికి కృతియిచ్చు సందర్భములో నిన్న సాయంకాలము హిందూ కళాశాల భవనములో బహిరంగసభ యేర్పాటు చేయబడెను.

సభకు పూర్వము వచ్చిన ప్రేక్షకులకు తేనీటి విందొసగబడెను.

శ్రీయుత వి. వి. పున్నయ్యశాస్త్రి, కవిగారిని గూర్చియు, కృతిపతి ఘంటా శేషయ్యగారిని గూర్చియు ప్రేక్షకులకు ఎరుకపరిచారు.

అధ్యక్షులు నడింపల్లి వెంకటలక్ష్మీనరసింహారావు పంతులు కవిగారి శైలిని, మృదుమధురమైన శబ్దజాలమును గూర్చియు క్రొత్త పోకడను గూర్చియు చాలసేపు చెప్పారు. కాని సదీనత అను పేరుతో కొందరు తెలుపభావకు పన్నెడు కొలైన సంస్కృతిమ, వ్యాకరణశాస్త్రము బొత్తిగ విడివాడి, ఇష్టమువచ్చిన రచనలను వ్రాసి ఆంధ్రవాఙ్మయమునకు గొప్ప అపకారము చేయుచున్నారని చెలవిచ్చారు. వ్రాసినకవులు ముఖ్యముగా తమ సద్యోరచనలోని మాధుర్యముచే ప్రేక్షకులను ఆనందింప చేయవలెనని చెప్పారు. తమపేరు శాశ్వతముగా నిలుచునటు తమరచన లుండవలెనని కోరారు. శ్రీ వెంకటకవి "కర్షక" అను రచన తప్పక అందరి హృదయమును ఆకర్షించునని చెప్పారు.

శ్రీయుత వెంకటకవి తమరచన "కర్షక" అను పుస్తకమును శ్రీ శేషయ్య చౌదరి (కృతిపతి) సమర్పించారు. శ్రీ శేషయ్య చౌదరిగారు శుద్ధను వస్త్రమును, ఉత్తరీయమును కవిగారికి సమర్పించారు

కవిత్వమును మెచ్చుకొనుచు శ్రీయుత కాకాని వరసింహారావుగారు మాట్లాడారు.

తర్వాత శ్రీయుత డి. వెంకటరమణశాస్త్రి (ఆంధ్ర విశ్వవిద్యాలయము) మంతలపట్రి ఉపేంద్రశర్మ (హిందూ కళాశాల), వి. రామమూర్తి (హిందూ కళాశాల హైస్కూలు), దేశరాజు కృష్ణశర్మ (అభ్యుదయ రచయితల సంఘము) తిరిగిరాలు కవిగారి రచనను మెచ్చుకొంటు మాట్లాడారు.

శ్రీయుత పి. ఆదివారాయణ గుప్తగారి వందనములతో సభ ముగిసెను.

గోపాలరెడ్డిగారి సారస్వత కృషి

17 వ తేదీన బ్రహ్మసమాజ మందిరములో నవ్యసాహిత్య పరిషత్తు ఆధ్వర్యమున శ్రీయుత బెజవాడ గోపాలరెడ్డిగారు రవీంద్రనాథ్ టాగోరు వ్రాసిన బంగాలీ రచనలనుండి, తాము తెలుగులో తర్జుమాచేసిన పద్యములను, నాటకములను చదివి వినిపించారు.

అధ్యక్షులు ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులు శ్రీ గోపాలరెడ్డిగారు చాల చక్కగా "టాగోర్ గారి బంగాలీ గ్రంథములను తెలుగులో తర్జుమాచేసినందుకు అభినందించుచు, ఈ రచనలు ఆంధ్రవాఙ్మయమునకు ప్రత్యేక విశేషమును యిచ్చునని చెప్పారు.

నిన్న తూనుగుంట్లవారి భవనములో శ్రీయుతులు తూనుగుంట్ల వెంకట కృష్ణయ్య, వెంకటరావుగార్లు రెండు మాసముల సెలవుమీద వెళ్లుచున్న శ్రీయుత టి భాస్కరరావు ఐ. సి. యస్. గారికి విందుచేశారు. చాలమంది పురప్రముఖులు ఈ పార్టీకి విచ్చేసారు.

వంగోలుసంతతేదీ మార్పు

ఫిబ్రవరి 17 : మార్చిసెలలో జరుగవలసిన వంగోలుసంత ఏప్రిల్ 25 వ తేదికి వాయిదాబడినది. ఏప్రిల్ 25 మొదలు 29 వరకు జరుగుతుంది.

గౌరవార్థం విందు

బందరు మునిసిపల్ చైర్మన్ శ్రీ కె. వి. రమణయ్య నాయుడుగారు ట్రాంసుఫరు కాబడిన కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ టి. యస్. యస్. రాఘవన్ ఐ. సి. యస్. గారి గౌరవార్థము 16 వ తేదీ సాయంకాలము బృందావనటాకీసులు నందు అల్పాహారవిందొసగిరి.

మదరాసు ఆరోగ్యశాఖ క్రొత్త డైరక్టరు

లెఫ్. కర్నల్. జె హెచ్. గోర్మను ఐ. ఎం. ఎస్. గారు, ఇండియా ప్రభుత్వం ఆరోగ్యశాఖ ఇనస్పెక్షను డైరక్టరుగ నండి, మదరాసు ఆరోగ్యశాఖ డైరెక్టరుగ నియమింపబడినవారు 19 తేదీ ఉదయం సూర్యోదయసుగారిదగ్గ బాధ్యతవుచ్చుకున్నారు. వీరదివరకు బర్మాలో ఆరోగ్యశాఖ డైరక్టరుగ నుండి.

ఎవరు అగ్రస్థానంలో వుంటుంది

స్నో క్రీం

ఉత్తమమైన కేశపోషణి

వెంట్రుకలను మృదువుగా చేయుచును. నిగనిగలాడు నట్లు మెరుగు తెచ్చును. జిగురు వుండదు. వాడటానికి సుఖంగా వుంటుంది.

తలవెంట్రుకలకు ప్రశస్తమైనది.

స్నాకు దొరకును

SMITH STANISTREET & CO., LTD.,

SSK 101

Diamond Ready Dyer Dyes fast and shining in Pink, Green, Red, Violet, Yellow, Blue, Lavender, Chocolate, Khaki, Salmon, Black colours. Any 11 cakes by V. P. of Rs. 2/- only.
DIAMOND SOAP CO., Kalyan
(G. I. P. Rly.)

మనసారతినండి

కళలు, అంటు, గసెరియాకు వజ్రాయుధం - అనుపాన చూర్ణ సహా రూ 2—8—0.
పి. శ. పి. అండ్ కో., పెరిదేపి, నెల్లూరుజిల్లా



చిన్న రహస్యము

టాంకో కోకోనట్ హెయిర్ ఆయిల్ వాడుటవలన శిరోజములకు మంచి పటుత్వ మేర్పడును. వారాని కొకసారి టాంకో కోకోనట్ ఆయిల్ పాంపూ చేసినయెడల శిరోజములను పరిపుష్టముగానుంచి వాటి సహజసౌందర్యాన్ని ఇనుమడింపచేయగలదు.

టాటా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, టాటానగరం, బొంబాయి.

అధ్యక్ష మధుర్ బాబు శక్తిఔషధాలయ, ఢాక్కా.

హెడ్డాఫీసు : ఢాక్కా (బెంగాల్) బ్రాంచీలు : ఇండియా, బర్మా అంతటను కలవు.
మద్రాసు బ్రాంచి : 157, బ్రాడ్వే, జి. టి.

1. చ్యవనప్రాశ : శరీరమునకు బలము చేకూర్చి, దీపితిత్తులు, నరముల నిర్మాణమును చక్కబరచును. దగ్గు, ఉబ్బసము, క్షయ, మొదలైన సమస్తమగు దీపితిత్తుల వ్యాధులను, వార్ధక్య చిహ్నములను పోగొట్టును. ఒరీదు శేడు రు. 10/- (64 తులాలు)

2. సిద్ధ మకరధ్వజ : మిక్కిలి శక్తివంతముగా పనిచేయు గొప్ప శాస్త్రీయ ఔషధము. సరియైన అనుపానము లతో సేవించిన యెడల, నాడీ బలక్షయ వ్యాధులన్నిటిని, హెచ్చు శ్రమవల్ల గాని, హెచ్చు రతివల్ల గాని యేర్పడిన బలహీనతను, పోగొట్టును. పుంస్త్వ హీనతను గుణమిచ్చుటలో దీనికి సాటిలేదు. ఒరీదు తులము రు. 32/-

3. వసంతకుసుమాకర రసము: ఇంద్రియ-మూత్రసంబంధమైన సమస్తవ్యాధులను రామబాణమువలె పనిచేయు అమోఘమైన శాస్త్రీయ చికిత్స. అతిమూత్రమును పోగొట్టును చక్కెరను తగ్గించును. బలమును శక్తినిచేకూర్చి పుంస్త్వమును హెచ్చించును. ఒరీదు 7 మాత్రలు రు. 4-3-6.

ప్రొప్రయిటర్లు:—అగ్రస్థ, మధురమోహన్, లాల్ మోహన్, శ్రీఫణీంద్రమోహన్ ముఖోపాధ్యాయ, చక్రవర్తి.

ఎవరో ఒకరు పైకి అంటారు.....



...దానితో మనొక శ్రీ వితంతు వవుతుంది. లేదా, కుమారుని కోల్పోతుంది. కాని, ఆ మెకంటె కూడా దేశం చాలా నష్టపోవచ్చును.

ఇటువంటి తంతుల మూలంగా అనేకమంది తల్లులు, భార్యలు శోకసంతప్తులయారు. ఆ నౌకలోని 30 మంది నావికులు ప్రాణాలు వదిలివుండవచ్చు. ఆ వీరనావికులతోపాటు వేలకొలది టన్నుల సరకులు సిగ్నలు అయిపోయాయి. ఈ సరకులు ఆహార పదార్థాలో . జ్వరపీడిత ప్రాంతాలకు అత్యవసరమైన మందులో అయివుండవచ్చును. మందులు లేక ఇంకా అనేక వేలమందికి మరణం ప్రాప్తించవచ్చు.

ఇదంతాకూడా ఎవరో ఒకరు పైకి అనడంవల్ల జరిగింది.

మనశత్రువులయొక్క గూఢచారులపై మనం ఉపయోగించగల ఆయుధం ఒకటివుంది. అది–మౌనం. మనం తెలివితక్కువగా మాట్లాడే మాటలు వారికి అయుధాలు. వాటినే మనపై ఉపయోగిస్తారు. మీరు ఏది మాట్లాడినా, ఏది వ్రాసినా జాగ్రత్త. ఎందుకంటే, శత్రువుల గూఢచారులకు ఇంతింత టపికకాదు–మీరు చించిపారవేసిన కాగితాలలోని సమాచారం తెలుసుకోడానికి కష్టపడి వాటిని అతికిస్తారు. వాటిలోని సమాచారంతో వారు మన నావికులను దంపుతారు, మనకు వచ్చేసప్లయిలను నాశనంచేస్తారు.

ముఖ్యంగా ఓడల, వైన్యాల ప్రయాణాలను గురించి, కొత్తరోడ్లు, రైలుమార్గాలు, విమానాశ్రయాలుగురించి మాట్లాడుకొనేటప్పుడు జాగ్రత్తగా వుండండి. ఫ్యాక్టరీలనుగురించిన సమాచారాలుసయితం శత్రువులకు వ్రాలా ముఖ్యం.

దేశీయ యుద్ధరంగంవారి

AAA 1340 TG ప్రకటన

మీరుమాత్రం కాదనిరూఢిచేసుకోకండి

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7. Thambu Chetty Street, G. T., Madras.

ధరల కంట్రోలు– ప్రభుత్వం మీకు సహాయపడుతున్న విధం

కొంగనిల్వల, కొంగలాభాల నిరోధకచట్టము సమరించి సివిల్ సప్లయిల కంట్రోలను జవరలుసు మీకు అన్యాయాలు జరగకుండామాచే నిమిత్తము ఎన్నో అధికారములు ఉన్నవి.

ఉదాహరణకు, అయన—

1 వర్తకుడు తనచేసే వ్యాపారంగురించిన అక్కపుల్లను, రదితర రికార్డులను సరిగా వుంచమని చెప్పవచ్చు. అతనికి సంబంధం కాని వ్యాపారం గురించిఅయినాసరే సమాచారం సేకరించి పంపవలసిందని అయన అవర్తకుని ఆజ్ఞాపించవచ్చు.
2 వర్తకుడు తన పుస్తకాలను తనిఖీకి చూపమని అయన ఆజ్ఞాపించవచ్చు. ఒక గెజెటెడ్ అధికారు వచ్చి సోదాచేసే నిమిత్తము వ్యాపారస్థలంలోనికి రానియ్యమని ఉత్తరువు చెయ్యవచ్చు.
3 అనుమానం కలిగితే వర్తకునివద్దనున్న సరుకులను స్వాధీనం చేసుకోవచ్చు.
4 సరుకుల దిగుమతికి ఎంత వ్యయమయినదో వర్తకులకు అయన సర్టిఫికేట్లు ఇయ్యవచ్చు. అంతకంటె ఎక్కువ అయినట్లు వర్తకులు అనరాదు. అయన సర్టిఫికేటుమాత్రమే చాలా.
5 ఏసరుకు ఏప్రాంతంలో ముఖ్యంగా అవసరమో నిర్ణయిస్తాడు. దానిప్రకారం అయన తెల్పినవారికి మాత్రమే సరుకులను అమ్మవలెను. ఆవిధంగా సరుకులు సంపిణీ నిమిత్తం అయన అమ్మకపు లైసెన్సు ఉత్తరువు చేస్తాడు
6 వర్తకులుగాని, పరిశ్రమాశలుగాని తమవ్యాపారస్థలములో అందరికి కనబడేటట్లు కంట్రోలు రేటుల పట్టికను వ్రేలాడ కట్టాలని అయన ఆజ్ఞాపించవచ్చు.

వర్తకులు మీకు ఎక్కువ రేటుచేసినట్లు అనుమానంవుంటే, మీ స్థానిక సివిల్ సప్లయిస్ ఆఫీసరుగాని, లేదా, మీరు యిష్టమైతే ఈ శాఖకుగాని పిర్యాదుచెయ్యవానికి సంకోచించవద్దు. మీ పిర్యాదుగురించి వెంటనే దర్యాప్తు చెయ్యబడుతుంది.

గమనింపు: కొన్ని సందర్భాలలో దోషం ఆరోపించబడిన వ్యక్తియే తను నిర్దోషిఅయినట్లు ఋజువుచేసుకోవాలి. అతను దోషియని ప్రాసిక్యూషనువారు ఋజువుచెయ్యనవసరంలేదుంది. అతనే, తన నిర్దోషిత్వాన్ని ఋజువు చేసుకోవాలి.

గూ. 15,000 అ జరిమానాలు, ఖైదు
దొంగలాభాలకు కఠినశిక్ష
కరాచి, అక్టోబరు 19.
దొంగనిల్వల, దొంగలాభాల నిరోధకచట్టము ననుసరించి, నిన్న అనేకమంది షాపు యజమానులపై కఠినశిక్షలు విధించబడ్డాయి. ఒక షాపుయజమానికి 15,000 రూపాయల జరిమానా, 6 నెలల జైదుశిక్ష విధించబడ్డాయి.

ఇటువంటి వార్తలవల్ల చేటతెల్లమవుతున్నట్లుగా, ఆధికధరలపై జరుగుచున్న యుద్ధంలో పోరాటమవుగవర్నమెంటు ఇన్‌స్పెక్టరులైన్సుంచెరుగుచున్నది.

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్,
న్యూఢిల్లీ, శోభవారి ప్రకటన

యదార్థములు తెలుసుకోండి
మీ హక్కులను కోరండి

HOARDING & PROFITEERING
HPPO
PREVENTION ORDINANCE

AAA 1326 TG